సూర్య డైరీ ని ఆవిష్కరణ చేసిన రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిష నాగ రమేష్




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 25 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 19






# రేవంత్ పాపాల చిట్టా ఒడవని ముచ్చట

- మానుకోట జిల్లా ఘనత కెసిఆర్ దే...
- పాలిటిక్స్ తప్ప పరిపాలన మీద రేవంత్ రెడ్డి కి దృష్టి లేదు
- మిర్చి రైతులు కన్నీరు పెడుతుంటే సోయి లేని సిఎం
- ఎమ్మెల్సీ ఓట్లు అడగడానికి పోవడం ముఖ్యమా
- కార్మికుల ప్రాణాలు ముఖ్యమా..
- రాష్ట్రంలో పాలన ప్రస్తుతం పిపిపి మోడ్
- మిర్చి రైతులకు రూ.25వేలు మద్దతు ధర తీసుకురండి
- దస్ పర్సెంట్ సర్కార్.ప్రజల బహిరంగ చర్చ
- రుణమాఫీ ఏది, ఆడబిడ్డలకు రూ.2500/- ఏవి
- పింఛన్ పెంచుతరా బోగస్ ముచ్చట్లు చెపుతార
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 24,మేజర్ న్యూస్ (సూర్య ): రేవంత్ రెడ్డి పాపాల చిట్టా చెబుతే ఒక రోజంతా చెప్పిన ఒడవని ముచ్చట అని ఎం ఎల్ సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మానుకోట జిల్లా ను చేసిన ఘనత కెసిఆర్ దేనని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మిగతా 2లో..

## రైతు లేనిదే రాజ్యం లేదు

### మిర్చికి మద్దతు ధర చెల్లించాలి: ఎమ్మెల్సీ కవిత



కేసముద్రం,ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): రైతు లేనిదే రాజ్యం లేదని మిగతా 2లో..

## ములుగు పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు డివిజన్ కమిటీ సభ్యురాలు

కేంద్ర కమిటీ సభ్యుడు దివంగత కటకం సుదర్శన్ భార్య పద్మ

రివార్డు అందజేసిన ఎస్పీ శబరీష్



2 లో

## కసాయి తల్లిని కఠినంగా శిక్షించాలి



2 లో



# రైతు లేనిదే రాజ్యం లేదు

## కేసముద్రం మార్కెట్లో మిర్చి యార్డును సందర్శించిన ఎమ్మెల్సీ కవిత

కేసముద్రం,ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): రైతు లేనిదే రాజ్యం లేదని, మిర్చికి మద్దతు ధర చెల్లించాలని ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మెల్సీ కవిత కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లోని మిర్చి యార్డును సందర్శించి రైతులతో మాట్లాడి మిర్చి ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీకి పోతారో... ఏం చేస్తారో తమకు సంబంధం లేదని కచ్చితంగా మిర్చి కి క్వింటాలుకు రూ.25 వేల మద్దతు ధర సాధించాల్సిందేనని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం మిర్చి ధరలు తగ్గగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి లొల్లి చేశారని, మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మిర్చి కి మద్దతు ధర విషయమై కనీసం ఒక్క మాట కూడా మాట్లాడడం లేదని ఆరోపించారు. మిర్చి ధరలు తగ్గడంతో రాష్ట్ర వ్యాప్తంగా మిర్చి పండించిన రైతులంతా ఆందోళన చెందుతు న్నారని,గత సంవత్సరం మిర్చి ధర క్వింటాలుకు రూ.25 వేలు ఉండగా ఈసారి రూ.11 వేలకు పడిపోవడంతో రైతులు ఆర్థికంగా ఎంతగానో నష్టపోతున్నారని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఆమె స్పష్టం చేశారు. రైతులు ఒక ఎకరా మిర్చి పంట పండించడానికి రూ.2 నుండి 3 లక్షల వరకు ఖర్చు అవు తుందని, ప్రస్తుత ధర ప్రకారం రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని అన్నారు. కేసముద్రం ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారులుగా సీఎం వెంటే నిత్యం ఉంటారని మిర్చి ధర విషయమై సీఎంతో చెప్పి మిర్చి ధర క్వింటాల్ కు రూ.25 వేలు సాధించేలా కృషి చేయాలని అన్నారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని చెప్పడానికి రైతులు పంటలు సాగు చేసేందుకు నీళ్లు ఇవ్వడం లేదని, వెంటనే నీళ్లు విడుదల చేయాలని లేకుంటే రైతుల తరపున పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్,ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి తోపాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లా,మండల నాయకులు పాల్గొన్నారు.

# రేవంత్ పాపాల చిట్టా ఒడవని ముచ్చట

మొదటి పేజీ తరువాయి..

బి ఆర్ ఎస్ జిల్లా కార్యాలయం లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ సి కవిత మాట్లాడుతూ రాష్ట్రం లో పాలిటిక్స్ తప్ప పరిపాలన మీద ముఖ్య మంత్రికి దృష్టి లేదని ఎద్దేవా చేశారు. సి ఎం రేవంత్ రెడ్డి నీ జిల్లాలో టన్నెల్ లో కార్మికులు చిక్కుకుంటే వెళ్లే సోయిలేదా అని అన్నారు. ఎమ్మెల్సీ ఓట్లు అడగడానికి పోవడం ముఖ్యమా,లేక కార్మికుల ప్రాణాలు ముఖ్యమా అని ఏద్దేవా చేశారు. రాష్ట్రంలో పాలన ప్రస్తుతం పిపిపి మోడ్ లో నడుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైకు అందుకోగానే కేసిఆర్ ను తిట్టడం తప్పా నువ్వు ఏడాదిన్నరగా రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమిటని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి కి చిత్తశుద్ధి ఉంటే





కేంద్రప్రభుత్వం తో మాట్లాడి ఢిల్లీకి వెళ్లి లొల్లి చేసి మిర్చి రైతులకు రూ.25వేలు మద్దతు ధర తీసుకువాలని హితవు పలికారు.రైతు రుణమాఫీ ఏది, ఆడబిడ్డలకు రూ.2500/- పించన్ ఎప్పుడు పెంచుతారని హామీలను అమలు చేయకుండా ఇంకా ఎన్నాళ్ళు బోగస్ ముచ్చట్లు చెపుతారని ఘాటుగా విమర్శించారు.రాష్ట్రం లో పాలన పీపీపీ మోడ్ లో నడుస్తందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వన్ని దస్ పెర్సంట్ సర్కార్ అని ప్రజలే బహిరంగంగా అనుటున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో ఎం ఎల్ సీ లు సత్యవతి రాథోడ్, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భారస జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత మాజీ ఎమ్మెల్యే లు రెడ్యానాయక్, శంకర్ నాయక్, తదితర బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కసాయి తల్లిని కఠినంగా శిక్షించాలి

డోర్నకల్ ఫిబ్రవరి 24:మేజర్ న్యూస్ (సూర్య): కన్న తల్లి పెట్టిన విషంతో మరణించిన చిన్నారి కోసం గ్రామం అంతా ఏకమైందినిందితురాలు అరెస్టు కోసంఅర్ధరాత్రి నుండి కొనసాగుతున్న ధర్నా నిందితురాలు కాల్ డేటా తీసి హత్య కుట్ర దారులను గుర్తించాలని బంధువులు, గ్రామస్తుల ఆందోళన బంధువులను సముదాయించిన డోర్నకల్ పోలీసులు మరణంవెనక ఉన్నవారిని గుర్తించాలని పెద్దఎత్తున ఆందోళన చేశారు.జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి విచారణ కోసం ప్రజలపట్టు పట్టారు.చిన్నారి నిత్యశ్రీ అంతక్రియలు జరిపి ఆ పాపం మేము చేయలేమని చిన్నారి నిత్యశ్రీ ని చంపిన తల్లి ఉషా వచ్చి చిన్నారి నిత్య శ్రీ అంతక్రియలు జరపాలని డిమాండ్ చేశారు.ఉషా వచ్చే వరకు చిన్నారి నిత్యశ్రీ అంతక్రియలు చేసే ప్రసక్తే లేదని రోడ్డుపై బైఠాయించారు.పోలీసుల హామీతో ధర్నా విరమణ అమ్మాయి నిత్యశ్రీ మృతికి కారణమైన పోలీస్ అధికారిపై విచారణ జరిపించి ఆయన పాత్ర ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హామి ఇవ్వాటంతో ధర్న విరమించారు.మృతదేహాన్ని ఆమె తాత ఇంటికి తరలించి అంత్యక్రియలు



పూర్తి చేశారు.

# ములుగు పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు డివిజన్ కమిటీ సభ్యురాలు

### - కేంద్ర కమిటీ సభ్యుడు దివంగత కటకం సుదర్శన్ భార్య పద్మ

### - రివార్డు అందజేసిన ఎస్పీ శబరీష్

ములుగురూరల్ , ఫిబ్రవరి 24(మేజర్ న్యూస్ సూర్య) : నిషేధిత మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు దివంగత కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్ భార్య, డివిజన్ కమిటీ సభ్యురాలు పుల్సం పద్మ



అలియాస్ ఊరె, అలియాస్ గంగక్క సోమవారం ములుగు పోలీసుల ఎదుట లొంగిపోయారు. అందుకు సంబందించిన వివరాలను జిల్లా ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ మీడియాకు వివరించారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకుల గూడెం గ్రామానికి చెందిన పుల్సం పద్మ తల్లిదండ్రులకు నలుగురు కూతుళ్లలో పెద్ద కుమార్తె. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న తుపాకులగూడెంకు ఏటూరునాగారం దళం తరుచూ వచ్చి వెళ్తూ ఉండేది. సాంస్కృతిక కార్యక్రమాలకు ఆకర్షితురాలై ప్రేరణ పొందిన పద్మ 1998లో సీపీఐ ఎంఎల్ పీడబ్ల్యూజీలో చేరి సభ్యురాలిగా పనిచేసింది. 2001-2004 వరకు మహిళా దళంలో పనిచేసి 2005లో దళ కమాండర్ గా నియమితురాలైంది. అదే ఏడాదిలో సెంట్రల్ కమిటీ సభ్యుడు కటకం సుదర్శన్ ను పెళ్లి చేసుకుంది. 2007లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఒత్తిళ్ల కారణంగా ఆనంద్ తో కలిసి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ కి బదిలీపై వెళ్లారు. ఏరియా కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొంది కటకం సుదర్శన్ రక్షణ విభాగంలో డిప్యూటీ కమాండర్ గా పనిచేసింది. తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో అనేక హింసాత్మక ఘనట్లో పాల్గొన్న పద్మ మూడుసార్లు ఎదురు కాల్పుల్లో పాల్గొంది. 2024జూలైలో బైక్ పై నుంచి పడిన పద్మ ఎడమచేతికి తీవ్ర గాయం కావడంతో పాటు ఆరోగ్య సమస్యలు పెరిగాయి. తెలంగాణ ప్రభుత్వ పునరావాస కార్యక్రమాలవైపు ఆకర్షితురాలైన పుల్సం పద్మ లొంగుబాటుకు నిర్ణయించుకొని సోమవారం ములుగు ఎస్పీ ఎదుట లొంగిపోయారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు మావోయిస్టు సిద్ధాంతాన్ని తిరస్కరించారని, క్యాడర్లు అస్త్రాలను వదిలి జనజీవన స్రవంతిలో చేరాలని విజ్ఞప్తి చేశారు. కాగా, జిల్లా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ.. నిషేధిత



మావోయిస్టు పార్టీలో సీనియర్ క్యార్లు వయసు సహకరించక తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిసిందని, మావోయిస్టులు పునరావాస కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవాలని పిలుపునిచ్చారు. లొంగిపోయిన వారికి రివార్డ్తో పాటు, పునరావాసం కల్పించి అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎస్పీ తెలిపారు. కాగా లొంగిపోయిన మావోయిస్టు సభ్యురాలు పద్మకు రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓఎస్డీ గీతే మహేష్ బాబాసాహెబ్, డీఎస్పీ ఎన్.రవీంరద్, పాల్గొన్నారు.

# భూ సేకరణ కొరకు గ్రామసభలు



కాటారం, ఫిబ్రవరి 24, మేజర్ సూర్య న్యూస్: చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా శివ శంకర్ ప్రాజెక్టు విస్తీర్ణ కోసం భూసేకరణ చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, కాటారం తాసిల్దార్ నాగరాజు, అధికారుల బృందంతో కలసి వీరాపూర్ గ్రామంలో 22 ఎకరాల 4 గంటలకు, జాదురాపేట గ్రామపంచాయతీ పరిధిలోని రఘు పల్లె గ్రామం లో 0-11 గుంటల భూ సేకరణ చేయుటకు గాను గ్రామసభలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక నోటిఫికేషన్ చదివి వినిపించడంతోపాటు ప్రాజెక్టు ద్వారా ప్రభావిత రైతుల నుండి అభ్యంతరాలను స్వీకరించారు. సంబంధిత అధికారులకు రైతుల అభ్యంతరాలను పరిశీలించి పరిష్కార చర్యలు తీసుకున్న విధంగా సూచనలు అందించారు.

ఈ కార్యక్రమంలో కాటారం ఎస్సు అభినవ్, ఇరిగేషన్ అధికారులు, ల్యాండ్ సర్వే అధికారులు, ఆర్ఐ వెంకన్న, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించండి

### ఎస్సి సెల్ జిల్లా చైర్మన్ దండు రమేష్

### మల్హర్ లో విస్తృతంగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం

మల్హర్, ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య: ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి (అల్ఫోర్స్) ఫిబ్రవరి 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు సీరియల్ నంబర్ రెండు మీద మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి వి నరేందర్ రెడ్డిని ఆశీర్వదించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్ సి విభాగం జిల్లా చైర్మన్ దండు రమేష్ అద్వర్యంలో సోమవారం మల్హారావు మండలం లో విస్తృత ప్రచారం చేయడం జరిగింది,ముందుగా కేంద్రమైన తాడిచెర్లలో జూనియర్ కాలేజీ అధ్యాపక బృందాన్ని కలిసి ఓటు అభ్యర్థించడం జరిగింది,తాడిచెర్ల హైస్కూల్ లో,పెద్దతుండ్ల హైస్కూల్ లో, కస్తూర్భా బాలికల హైస్కూల్,జూనియర్ కాలేజీలలో విస్తృత ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య,



పిఎ సిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి,పీఏసిఎస్ వైస్ ఛైర్మన్ ప్రకాష్,పిఏసిఎస్ డైరెక్టర్ తిరుపతి రావు,కేసారపు చంద్రయ్య, ఆంజనేయులు,మధు,రాజు,మోగిలి, తదితరులు పాల్గొన్నారు.

## కాపురంలో పులి ఆనవాళ్లు లేవు

### కొయ్యూరు అటవీ శాఖ అధికారి రాజేశ్వర్ రావు

### నిపుణులతో ఆవు కళేబరాన్ని పరీక్షించిన అధికారులు

### ఆవును హతమార్చింది పులి కాదని స్పష్టీకరణ

మల్హార్,ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామ పరిధిలోని ఆమ్లెట్ గ్రామమైన కాపురం శివారులో ఆదివారం తెల్లవారుజామున ఆవును పెద్దపులి హతమార్చిందనే ప్రచారం లో ఎలాంటి వాస్తవం లేదని కొయ్యూరు అటవీ శాఖ అధికారి





రాజేశ్వర్ రావు తెలిపారు. సోమవారం కాపురం శివారులో ఫారెస్టు అధికారులు చుట్టూ నాలుగు,ఐదు కిలోమీటర్ల పరదిలో అటవీ అధికారుల బృందం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. పెద్దపులికి సంబందించిన ఎలాంటి ఆనవాలు, పులి పాదముద్రలు కనిపించలేదని ఫారెస్ట్ అధికారులు పేర్కొన్నారు. ఆవు కళేబరం దగ్గర నిపుణులతో పరిక్షించగా పులి ఆనవాలు, గుర్తులు పాదముద్రలు లభించలేదని ప్రజలు ఎలాంటి భయందోళన పెట్టుకోవద్దని అటవీ శాఖ అధికారులు సూచించారు. పెద్దపులికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఐనా తెలిస్తే అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని చుట్టూ ప్రక్క గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కొయ్యురు, తాడిచర్ల సెక్షన్ అధికారి గొడుగు లక్ష్మన్, బిట్ ఆఫీసర్లు మహేందర్,నరేష్,శ్రీకాంత్,వచార్లు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వేరో కుటుంబానికి పరామర్శ

### ఫోన్ లో రాజేందర్ ను పరామర్శించిన ఆర్.ఎస్.ఎస్ ప్రవీణ్ కుమార్



గీసుగొండ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): సీనియర్ స్వేరో ప్రతినిధి పసుల రాజేందర్ తల్లి శశిరేఖ ఇటీవల గుండెపోటుతో మరణించారు. విషయం తెల్సుకున్న స్వేరో రాష్ట్ర కో కన్వీనర్ బల్గొరి దుర్గన్న,స్వేరో రాష్ట్ర అధ్యక్షులు పుల్ల కిషన్,స్వేరో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వీరన్న, స్వేరో రాష్ట్ర ఈసీ మెంబర్ ఎర్ర రాజన్న ,స్వేరో భద్రాద్రి జోన్ మాజీ అధ్యక్షులు మారపల్లి మనోజ్, ఆర్ఎస్ టీమ్ జిల్లా ఇంచార్జ్ శివన్న,అమ్మఒడి శ్రీనివాస్,సిఆర్ఓ శ్రీనివాస్,సుభద్ర శ్యామల,స్వేరో జిల్లా,రాష్ట్ర నాయకులు రాజేందర్ కుటుంబాన్ని పరమార్శించి సానుభూతి తెలిపారు.కాగా ఆర్ఎస్ఎస్ ప్రవీణ్ కుమార్ పసుల రాజేందర్ ను ఫోన్లో పమర్శించి మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

## శివ పార్వతుల కళ్యాణానికి రూ.54 వేల విరాళం

### అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి దంపతుల ఔదార్యం



గీసుగొండ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఎలుకుర్తి (హ) లోని అతిపురాతనమైన శ్రీ గంగా భవాని సమేత వైద్యనాధేశ్వర స్వామి (శివ) ఆలయములో కళ్యాణమహోత్సవానికి,స్వామివారి ఆభరణాలకు అల్లం స్వప్న దేవి బాల కిషోర్ రెడ్డి రూ.54 వేలు విరాళంగా అందచేశారు. కార్యక్రమంలో అల్లం మల్రెడ్డి,వీరగొని రాజ్ కుమార్,పిఎసిఎస్ చైర్మన్ రడం శ్రీధర్,ఆలయ అర్చకులు మోహన్ శర్మ,బొడిగె శోభన్ బాబు,గుడిపెల్లి ఇంద్రసేనారెడ్డి,బొడిగె సదానందం,పూండ్రు జేపాల్ రెడ్డి,శిరిషె రాజేశ్వరరావు,శిరీషె శ్యామ్ సుందర్, చల్ల శ్యాం,చొక్కం శీను,బోయిని శ్రీను, కంచి కరణా సాగర్,వలిగె ప్రసాద్,జైపాల్ రెడ్డి, గట్ల బిక్షపతి ,బొమ్మినేని అభి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం



కాళేశ్వరం ఫిబ్రవరి 24 ( మేజర్ న్యూస్ సూర్య): మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ , కరీంనగర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థి మన ఆల్ఫోర్స్,, డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా ఆదివారం కాళేశ్వరంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కాళేశ్వరం గ్రామలలో పట్టుబద్రులని కలిసి నరేందర్ రెడ్డి కి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేంగాని అశోక్ ,మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నాయకులు గందెసిరి సత్యనారాయణ, గ్రామం శాఖ ఉపాధ్యక్షుడు షేక్ బాబా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్. షేకిల్, గందేసిరి మధుసూదన్, తునూరి సంతోష్, ఎస్డి.ఇమ్రాన్, కావేరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మహా శివరాత్రికి భక్తులకు ఇబ్బందులు కలుగొద్దు



- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- రామప్పలో కలెక్టర్ దివాకర టీఎస్ పర్యటన
- ఏర్పాట్లపై పర్యవేక్షణ

ములుగు రూరల్ , ఫిబ్రవరి 24 (మేజర్ న్యూస్ సూర్య) : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రామప్ప రామలింగేశ్వరుడి దర్శనానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. యునెస్కో గుర్తింపు పొందిన ములుగు జిల్లా వెంకటాపర్ మండలం రామప్పలో సోమవారం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26 నుంచి జరిగే శివరాత్రి జాతరను పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేశామని వెల్లడించారు.





ఏర్పాట్లు పూర్తయ్యాయని, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పటు చేయడం జరిగిందని, మూడు రోజులలో 24గంటల పాటు వైద్య సిబ్బంది సేవలు అందిస్తారని, జాగారం చేసే భక్తుల కోసం రామప్ప పరిసర ప్రాంతాలలో ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సాయంకాలం ఐదు గంటల అనంతరం రామప్ప సరస్సు కట్టపైకి ఎవరినీ అనుమతించవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం వాహనాల పార్కింగ్, మరుగుదొడ్ల ఏర్పాటుతోపాటు స్వచ్ఛమైన మంచినీటి అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసిన క్యూలైన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎం.సంపత్ రావు, ఆర్డిఓ వెంకటేష్, డీఎస్పీ రవీందర్, ఎండోమెంట్ ఈవో శ్రీనివాస్, డిఎంహెచ్ఓ గోపాల్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతులను కరుణించని మిర్చి పంట

**కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు మిర్చి రైతుల ఆవేదన పట్టదా**

**మిర్చి రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలి**

**భారీగా పడిపోతున్న మిర్చి ధరల పైన,**

**మిర్చి ఎగుమతుల పైన సమీక్షించాలి**

**మార్కెట్లో ప్రస్తుతం మిర్చి కి లభిస్తున్న ధరతో పాటు రైతులకు**

**అదనంగా క్వింటాకు 10000 రూ. చెల్లించాలి**

**బిఆర్ఎస్ పార్టీ నేత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ (సూర్య):మార్కెట్లో రోజు రోజుకు భారీగా పడిపోతున్న మిర్చి ధరను చూసి రైతులు తీవ్రఆందోళనకు గురి అవుతున్నారు, మిర్చి పంటలకు వస్తున్న అనేకమైన తెగుల్లను వ్యాధులను అరికట్టడానికి రైతులు అప్పులూ చేసి పెట్టుబడీ పెట్టి పంటపండించి మార్కెట్ కి తీసుకుళ్తే రైతులకు కనీసం గిట్టుబాటు ధర కూడా లభించడం లేదు ,ఊహించని రీతిలో ధరలు పాతాళంలోకి పడిపోతున్నారని ప్రభుత్వాలు తక్షణ మే పంట ధరపై సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతు కొనుగోలుదారులు మరియు మార్కెట్ మాయజాలంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతున్న ఎలాంటి స్పందన లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను పట్టించుకోవడం లేదు .రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధర చెల్లిస్తామని రైతులకు అండగా ఉంటమని ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు మిర్చి రైతుల విషయంలో చేతులెత్తేసింది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి ధరల విషయంలో ముందు చూపు లేకుండా వ్యవహరిస్తున్నాయి గత ఏడాది రైతులు పండించిన మిర్చి కోల్ స్టోరేజీలో ఉన్నదని తెలిసి కూడా ఈ సంవత్సరం



రైతులకు మద్దతు ధర రావడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వ యొక్క నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనబడుతుంది అని అన్నారు.గత రెండు నెలలుగా మిర్చి రైతులు మద్దతు ధర లేక అల్లాడుతున్నారు మార్కెట్లో వ్యాపారస్తులు కొనుగోలు చేయడం లేదు, మీర్చిదరలు పడిపోతున్నవి అని మీడియా మరియు ప్రతిపక్షాలు చెబుతున్న , రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. అంతర్జాతీయంగా నాణ్యతతో కూడిన మిర్చిని వరంగల్ మరియు తెలంగాణ జిల్లాల రైతులు పండిస్తున్నా మార్కెట్లో మిర్చికి కనీస మద్దతు ధర రాకపోవడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భాధ్యత వహించాలి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి మిర్చి రైతుల కష్టాలు తెలియజేయకపోవడా, వ్యాపారస్తులతో మార్కెట్ అధికారులతో ధరలపైన సమీక్ష చేయకపోవడమే దీనికి ప్రధాన కారణం,మార్కెట్లో ప్రస్తుతం మిర్చి కి లభిస్తున్న ధరతో పాటు రైతులకు అదనంగా క్వీ0 టాకు 10000 చెల్లించి కష్టాల్లో ఉన్న మిర్చి రైతులను ఆదుకోవాలనీ,మిర్చి పండించిన రైతులు ఎవరు అధైర్య పడొద్దు బిఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది అని మిర్చికి మద్దతు ధర వచ్చే విధంగా పోరాటం చేస్తుంది అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మిర్చి రైతులను ఆదుకొని మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.

## రైతులకు ఏ విధమైన ఇబ్బందులు కలగవద్దు

**వ్యవసాయ శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



తొర్రుర్ పిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి నియోజకవర్గంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూసుకోవాలని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశశ్విని రెడ్డి జనగామ, మహబూబాబాద్, మరియు వరంగల్ జిల్లాల, వ్యవసాయ శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. వరైతులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమయంలో, వారు అధికారులతో ఫోన్ లో మాట్లాడుతు తమ నియోజకవర్గంలో రైతులు సకాలంలో యూరియా అందుకోగలిగేలా చర్యలు తీసుకోవాలని, యూరియా సరఫరా విషయంలో ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని కోరారు.ఈ విషయంపై స్పందించిన అధికారులు, వారు తీసుకునే చర్యలపై ఎమ్మెల్యే గారికి పూర్తి నమ్మకాన్ని వ్యక్తం చేశారు. వారు తెలిపినట్లుగా, యూరియా సరఫరా విషయంలో ఎలాంటి లోటు ఉండదని, అధికారులు ఇప్పటికే అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారని స్పష్టం చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, యూరియా అందుబాటులో ఉండేలా కావాలని వారు పేర్కొనగా, రైతుల సంక్షేమాన్ని ప్రాధాన్యతనిచ్చి, సమర్థవంతంగా పర్యవేక్షణ చేపడుతున్నామని కూడా ఆమె వెల్లడించారు.

## సూర్య డైరీ ని ఆవిష్కరణ చేసిన రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిష నాగ రమేష్



ఏటూరునాగారం ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య: మంగపేట మండలం లోని రాజుపేట లోని నాగులమ్మ దేవాలయం పూజారి రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిషా నాగ రమేష్ చేతుల మీదుగా సూర్య డైరీ తోపాటు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాడిశా నాగరమేష్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా నడుస్తున్న సూర్య దినపత్రిక వార్తలు ఎంతగానో ప్రజలకు ఉపయోగప డుతున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏటూరునాగారం సబ్ డివిజన్ సూర్య ప్రతినిధి పెండ్యాల ప్రభాకర్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాతు గోదావరి నదిలో పడి వ్యక్తి మృతి



కాళేశ్వరం ఫిబ్రవరి 24 (మేజర్ న్యూస్ సూర్య): ప్రమాద వశాస్తూ గోదావరిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం కాళేశ్వరంలో చోటుచేసుకుంది. కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా, నవాబుపేట గ్రామానికి చెందిన సజ్జల రామన్న ( 75) కాళేశ్వరంలో గోదావరి స్నానానికి వచ్చి ప్రమాదవశాస్తు గోదావరిలో పడి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలి

### ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### పీఓలు, ఏపీఓల శిక్షణ తరగతుల్లో కలెక్టర్



వరంగల్, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల రెండవ శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా అర్థం చేసుకొని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పరచుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో



ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డిఆర్ఓ విజయలక్ష్మి,, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, ట్రైనింగ్ నోడల్ అధికారి బాలకృష్ణ, సూపరింటెండెంట్ రంజిత్, ఎన్నికల శిక్షకులు,పిఓలు ఓపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ కు ఏర్పాట్లను పూర్తి చేయాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ , ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య: పవిత్ర రంజాన్ మాసానికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వచ్చేనెల రెండో తేదీ నుండి ప్రారంభమవుతున్న రంజాన్ మాసం పై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్, పౌరసరఫరాలు తదితర శాఖల అధికారులతో పాటు పలువురు మత పెద్దలు పాల్గొని ఏర్పాట్ల విషయమై చర్చించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ గతంలో మాదిరిగానే రంజాన్ మాసానికి అధికారులు ఏర్పాట్లను వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. మార్చి రెండవ తేదీ కల్లా అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలని తెలిపారు. మసీదుల వద్ద సరిపోయే తాగునీటి సౌకర్యాన్ని ఆర్డబ్ల్యూఎస్, జీడబ్ల్యూఎంసి అధికారులు కల్పించాలన్నారు. తాగునీరు అవసరమైన చోట్ల అదనంగా నీటి ట్యాంకర్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయా ల న్నారు. మసీదుల వద్ద డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలని , ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణ జరగాలని పేర్కొన్నారు. పవిత్ర మాసం కాబట్టి మసీదులను విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ముస్లిం ఉద్యోగులకు ఒక గంట ముందుగా ఆఫీసు నుండి వెళ్లేందుకు ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని, 24 గంటల పాటు దుకాణాలు తెరిచి ఉంటాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమైన రోజుల్లో మసీదుల వద్ద ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని, అవసరమైతే అంబులెన్స్ ను కూడా సిద్ధంగా ఉండేటట్టు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైతే ముందుగానే ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలన్నారు. ఆర్డీవోలు, తహసిల్దార్లు తమ పరిధిలోని మసీదులలో ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. రంజాన్ పండగకు సంబంధించిన ఏర్పాట్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లను పూర్తి చేయాలని పేర్కొన్నారు. మత పెద్దలు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఏర్పాట్లను చేస్తామన్నారు. పవిత్ర రంజాన్ ఏర్పాట్లను రెవెన్యూ శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. మున్సిపల్ అధికారులు హెల్ప్ లైన్ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లయితే ఏవైన సమస్యలు ఏర్పడినట్లయితే ఆ నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని తమ శాఖ తరపున ఏర్పాట్లను సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, నారాయణ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మురళీధర్ రెడ్డి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులతో పాటు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



## ధరణి పెండింగ్ దరఖాస్తులను

# త్వరితగతిన పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 24 ,మేజర్ న్యూస్ సూర్య: ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తహసీల్దార్ లతో ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులలోని వివిధ మాడ్యూల్స్ లలోని అంశాలపై మండలాల వారీగా క్షుణ్ణంగా చర్చించి, ఆయా పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కారించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, నివేదికలు సమర్పించాలని, రోజూవారీ లక్ష్యాన్ని నిర్దేశించుకొని పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేసి, వెంటనే పూర్తిచేయాలని సూచించారు. సమీక్ష సమావేశంలో ఆర్డీవో గోపిరామ్ , తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో

# ఇద్దరికి సమాజసేవ శిక్ష

వరంగల్ లీగల్: ఫిబ్రవరి 24:మేజర్ న్యూస్ (సూర్య): మద్యం సేవించి వాహనాన్ని నడిపిన మాలోతు రమేష్, మహమ్మద్ యాకూబ్ లకు రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి కే.రాజశేఖర్ రెడ్డి సోమవారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో శని,ఆదివారాల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపు తుండగా పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు సోమవారం కోర్టులో హాజరు పరిచారు.విచారణ అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరం గా పేర్కొంటూ రెండు రోజులు సమాజ సేవ చేయాలని న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ సదరు వ్యక్తులను కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి విధించిన శిక్షను అమలుపరిచే క్రమంలో ఆ వ్యక్తులను కాజీపేట సర్కిల్ మున్సిపల్ కమీషనర్ ముందు హాజరు పరిచారు.

## మల్హర్ లో ఘనంగా శ్రీను బాబు జన్మదిన వేడుకలు



మల్హార్, ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన తాడిచెర్లలో సోమవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డితో పాటు కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షులు బడితెల రాజయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, వైస్ చైర్మన్ ప్రకాష్ రావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దండు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి రాజయ్య, బొబ్బిలి రాజు గౌడ్, లకావత్ సవేందర్, కుంట సదానందం, రావుల ఆంజనేయులు, మేనం శ్రీనివాస్, పల్లెర్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## మాధవరావుపల్లిలో

## ఘనంగా గ్రామదేవతల తిరుగువారం

### పూజలు నిర్వహించిన ఎస్ఐ



గణపురం రూరల్ , ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మాధవరావుపల్లి కాలనీలో గ్రామ దేవతల తిరుగువార కార్యక్రమాన్ని శుక్రవారం కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపురం ఎస్ఐ రేఖ అశోక్ గ్రామదేవతల వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు గోవర్ధన వెంకటాచార్యులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కాలనీ వాసులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దుగ్యాల లక్ష్మణ్ రావు ప్రభాకర్ రెడ్డి చెవ్వ రాజు జిట్టబోయిన సదయ్య చిత్తారి అశోక్, నార్లాపురం శ్రీనివాస్ తదితర గ్రామ పెద్దలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## కోట గుళ్ళ ఆలయానికి

# నూనె వితరణ



గణపురం రూరల్ , ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య : కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత కోటగుళ్ళ దేవాలయానికి గణపురం మండల కేంద్రానికి చెందిన నారగాని కవిత రవీందర్ గౌడ్ దంపతులు సోమవారం పర్వదినం సందర్భంగా నూనె క్యాన్ ను అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయానికి నూనె క్యాన్ అందజేసిన రవీందర్ కవిత దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## నూతన జంటను ఆశీర్వదించిన

## మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు



శాయంపేట, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని సూరంపేట గ్రామానికి చెందిన పింగిలి శోభారాణి రవికుమార్ రెడ్డి ల కుమారుడు సతీష్ కుమార్ తేజశ్రీ ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి సోమవారం భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా మాజీ జడ్పీ గండ్ర జ్యోతి లు పాల్గొని నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, బిఆర్ఎస్వి నాయకులు కొమ్ముల శివ, నాయకులు గాజే రాజేందర్, మారేపల్లి మోహన్, పాల్గొన్నారు.

## వడ్లూరి మౌనికను సన్మానించిన

## అల్కా లాంబా,సునీత రావులు




స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 24,మేజర్ న్యూస్(సూర్య): హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో ఏర్పాటు మహిళ కాంగ్రెస్ సమావేశానికి అఖిలభారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశనంతరం సోమవారం కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు చేసిన వారిని సన్మానించడం జరిగింది. అందులో భాగంగా జనగాం జిల్లా నుండి అత్యధికంగా సభ్యత్వ నమోదు చేయించిన కాంగ్రెస్ పార్టీరాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనికను జాతీయ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి అల్కా లాంబా అలాగే రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావులు శాలువాతో సన్మానించి అభినందించారు.



## అయ్యప్ప విగ్రహ ప్రతిష్టాపన ఏప్రిల్ 16 ముహూర్తం ఖరారు చేసిన

# భద్రకాళి అర్చకులు శ్రీ రామకృష్ణ



ఏటూరునాగారం. ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండలకేంద్రం లోని 163జాతీయ రహదారి ప్రక్కన నిర్మాణం చేపట్టిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన ఏప్రిల్ 16వ తేదీన నిర్ణయం చేశారు. ఈ సందర్భంగాభద్రకాళి దేవస్థానం ఆలయ అర్చక బృందం శ్రీ రామకృష్ణ వారి ఆధ్వర్యంలో దివ్య సుముహూర్తమును ఏప్రిల్ 16వ తారీకు బుధవారం రోజున ఉదయం పదకొండు గంటల 8 నిమిషములకు అనురాధ నక్షత్ర యుక్త మిథున లగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవమును భక్తజన సమూహ కరతాల ధ్వనుల మధ్య శ్రీ హరిహర సుతుడుకలియుగవంతుడైన అయ్యప్ప స్వామి వారి ఆజ్ఞ గా శిరసా వహించి సుముహూర్తమును నిర్ణయించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ బొలుసానిగారీ శంకర్ , ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బోడ సత్యం, కోశాధికారి పర్వతాల లాలయ్య, అజ్మీర సమ్మయ్య వంగరి గోపి గద్దె జయకృష్ణ, చింత సాంబయ్య, పిన్నింటి యాదిరెడ్డి,( తాడ్వాయి) సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, శివాలయం కమిటీ మాజీ చైర్మన్ తాడూరి రఘు, నూక ప్రభాకర్ , బచ్చుసత్యనారాయణ పాలకుర్తి పాపన్న, మోడెం రమేష్ ఎగ్గడి వెంకటేశ్వర్లు,బ చ్చుసతీష్ ,అగ్గు నారాయణ ,పూజరి కిషోర్ తునికి శంకర్, శ్రీనివాస్ డీజే బోర్ నర్సాపూర్, శివ కేశవులు , నరసింహారావు గురుస్వామి (మల్లూరు), దొడ్డ కృష్ణ ,ఆకుల రంజిత్, ఆదినారాయణ, గండేపల్లి సత్యం, వినుకొల్లు చక్రవర్తి, కార్తీక్, గండేపల్లి నరసయ్య, వెలకుర్తి లక్ష్మనా చారి , గాద వెంకన్న, బచ్చు నరసింహారావు, వెలగందుల నరసింహారావు,పర్వతాల అన్వేష్,ఆలయ నిర్మాణ దాతలు వివిధ మండలాల అయ్యప్ప గురుస్వాములు అయ్యప్ప భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా దుద్దిల్ల శీను బాబు జన్మదిన వేడుకలు



కాళేశ్వరం ఫిబ్రవరి 24 (మేజర్ న్యూస్ సూర్య): మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాళేశ్వరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్ మరియు ఫ్రూట్స్ పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కామిడి శ్రీనివాస్ రెడ్డి, గందెసిరి సత్యనారాయణ, గ్రామం శాఖ ఉపాధ్యక్షుడు షేక్. బాబా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్. షేకిల్, గందెసిరి మధుసూదన్, తునూరి సంతోష్, ఎస్ డి.ఇమ్రాన్, కావేరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీ గ్రామాల సమస్యలు పరిష్కరించాలి




### తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం

### జిల్లా కార్యదర్శి గొంది రాజేష్

ములుగు రూరల్ , ఫిబ్రవరి 24 ( మేజర్ న్యూస్ సూర్య ) : జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న వలస ఆదివాసీ గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్ కు వచ్చిన ఆయా గ్రామాల ప్రజలు గ్రీవెన్స్ లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. గత 20ఏళ్లుగా జిల్లాలోని వివిధ మండలాల్లో 68వలస ఆదివాసీ గ్రామాలు నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. ఇప్పటికీ ఆయా గ్రామాలకి శాశ్వత కరెంట్ లేకపోవడం బాధాకరం అన్నారు. చేతిపంపులు ఉన్నా తాగేందుకు నీరు అనుకూలంగా లేదని, ఫ్లోరైడ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. వన్యప్రానుల సంరక్షణ కోసం అనేక చర్యలు చేపడుతున్న ప్రభుత్వాలు సాటి మనుషులుగా వలస ఆదివాసులను గుర్తించకపోవడం దారుణమన్నారు. అటవీ సంరక్షణ పేరుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా వేలాది ఎకరాల అడవిని కార్పొరేట్ లకు అప్పనంగా అప్పజెప్పే ప్రభుత్వ చట్టాలు ఆదివాసీలు బతికేందుకు ఉపయోగపడటం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమములో సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్గి చిరంజీవి, నాయుకలు శోభన్, చంటి, దేవయ్య, సోమేశ్, పాండు, దేవేందర్, గంగయ్య, ఆదివాసి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## చిన్నారి రక్షణకు రక్షకులు ఎవరు అనే కథనానికి స్పందించిన దాతలు

### పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు


రాయపర్తి, ఫిబ్రవరి 24 ( మేజర్ న్యూస్ సూర్య): వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన దుబ్బరి రేణుక ఇటీవల అనారోగ్యంతో మృతి చందగా రేణుక భర్త రాజు మూడేళ్ల క్రితం అనారోగ్యానికి గురై మరణించడంతో వారి కూతురు రచన అనాధగా మిగిలింది దీనితో అనాధగా మారిన ఆ చిన్నారి దీనగాదును చూసి చిన్నారి రచనకు రక్షకులు ఎవరు అనే కథనం బుధవారం మేజర్ న్యూస్ సూర్య దినపత్రికలో ప్రచురితమవగా దాతలు స్పందించారు.సోమవారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్ ఆధ్వర్యం లో ఉపాధ్యాయులు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గారే కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు స్వాతి,శ్రీదేవి, లక్ష్మి,సహిస్త తఫీమ్,మురళీ,వివేక్,నరేష్,రాజేంద్ర ప్రసాద్, ఏవిఆర్ చార్యులు,యూత్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### టిడబ్ల్యూ జెఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్

### టి డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన


ములుగు రూరల్, ఫిబ్రవరి 24 ( మేజర్ న్యూస్ సూర్య ) : జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిడబ్ల్యుఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్ డిమాండ్ చేశారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఈవో అల్లం రాజకుమార్ కు సమస్యలతో కూడిన వివిధ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలబడే పాత్రికేయుల పరిస్థితి రాష్ట్రంలో దారుణంగా తయారైందని అన్నారు. ప్రతినిత్యం అనేక రకాల ఒడిదుడుకుల మధ్య వృత్తి బాధ్యతలను పాత్రికేయులు సాహసోపేతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా పాత్రికేయుల సమస్యలు అపరిష్కృతంగా ఉండిపోతున్నాయని అన్నారు. ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ దాటవేత ధోరణిని పాలకులు అవలంబిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాలు హామీ ఇచ్చిన అంశాలను వెంటనే పరిగణలోకి తీసుకొని అమలుపరచాలని ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇళ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ దాఖల చేసి జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి లేకపోతే కొత్త విధానం ద్వారా పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కూడా ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి అమలు పరచాలని అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా వైద్యం అందే విధంగా చర్యలు చేపడుతూ కాంట్రిబ్యూషన్ను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. నూతన అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఇప్పటికే రెండు పర్యాయములు వాయిదా వేయడం జరిగిందని అర్హులైన జర్నలిస్టులందరికీ నూతన అకటేషన్ కార్డులు ఇవ్వాలని పిడబ్ల్యూజేఎఫ్ తరపున కోరుతున్నామని అన్నారు. పక్క రాష్ట్రాల మాదిరిగానే జర్నలిస్టులకు ప్రభుత్వ పెన్షన్ వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికడుతూ ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని సూచించారు. మహిళా జర్నలిస్టులకు రాత్రివేళ ఆఫీసు నుండి ఇంటికి ప్రయాణించేందుకు అవసరమైన ప్రయాణ ఏర్పాట్లను ప్రభుత్వం ఏర్పరచాలని అన్నారు. పలుచోట్ల జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల పై నాయకులు కోర్టుకు వెళ్లడం జరిగిందని జర్నలిస్టులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ముందుకు వచ్చి ఇన్న స్థలాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యుజే (ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ, నాయకులు జలిగపు కిరణ్, గిరిజన జర్నలిస్టు యూనియన్ నాయకులు భూక్య సునీల్ లు మద్దతు పలికారు. టిడబ్ల్యూ జెఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్రా రఘువీర్, సామ బుచ్చిరెడ్డి, జిల్లా నాయకులు ఆవుల వెంకన్న, ఎండి రఫీ,గజ్జి రాజేష్, నాగపురి హరినాథ్ గౌడ్, గాదే సుమన్, ఓరుగంటి బిక్షపతి, దొంగరి రాజేందర్, పిట్టల శివతేజ తదితరులు పాల్గొన్నారు.








భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ గణపురం రూరల్, ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్: కాకతీయులు ఎన్నో కష్ట నష్టాలకోర్చి ఏళ్ల తర బడి శ్రమించి నిర్మించిన కాకతీ యుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ కు పూర్వ వైభవం సంత రించుకుంది.1234 లో నిర్మించిన ఆలయం వందల సంవత్సరాల పాటు నిరాదరణకు గురై అసాం ఘిక కార్యకలాపాలకు అడ్డగా మారి శిథిలమైంది.2007 సంవ త్సరంలో పరిరక్షణ కమిటీ ఆధ్వ ర్యంలో గ్రామస్థుల సహకారంతో ఆలయంలో దీపం వెలిగిం చేం దుకు అంకురార్పణ జరిగింది. అనంతరం ఒక్కొక్కరుగా అధికా రులు ముందుకు వచ్చి మేము న్నామంటూ ఆలయ నిర్వహ ణలో పాలుపంచుకున్నారు. గడిచిన 18 ఏళ్లలో పరిరక్షణ కమిటీకి అండగా నిలిచారు. ఆలయంలో కళ్యాణ ఉత్సవం నిర్వహించిన నాటి నుండి మొత్తం ఆరుగురు దాతలు అందించిన సహకారం పై సూర్య కథనం



### ఆలయ ప్రాంగణంలో నందీశ్వరుని ప్రతిష్ఠించిన తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్



కోటగుళ్ల చరిత్రలో నిలిచి పోయే విధంగా కనివిని ఎరుగని రీతిలో తమిళ నాడు రాష్ట్రం చెన్నై సమీ పంలోని మహాబలి పురంలో కృష్ణశిల తో నంది విగ్రహాన్ని తయా రు చేయించి తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య కీర్తి దంపతుల చేతుల మీదుగా 2023 ఆగస్టు 19న నంది విగ్రహ ప్రతిష్టాపన శాస్త్రోక్తంగా నిర్వహించారు. 2018 మార్చి 22న గణపురం పోలీస్ స్టేషన్ లో ఐపీఎస్ శిక్షణ అధికారి ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు కోటగుళ్లతో సాయి చైతన్య కీర్తి దంపతులకు అనుబంధం కొనసాగుతుంది.

# కోటగుళ్ళకు కొండంత అండ


- దశాబ్ద కాలంగామహాదేవుని సేవలో
- పుట్టింది ఒకచోట ఉద్యోగంచేసేది మరొకచోట • అంతా పెద్ద సార్లే
- అయినా ఆ ముక్కంటితో వారికి ప్రత్యేక అనుబంధం
- వృత్తి రీత్యా ఎక్కడ ఉన్నా... మనసంతా ఆ గణపేశ్వరుని పైనే
- చీకటిలో ఉన్న ఆ రుద్రుడికి దీపం వెలిగించింది ఒకరైతే
- ఆ కాంతిని నిరంతరం కాపుడుతుంది వారి చేతులే
- 18 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా గణపేశ్వరుని సేవలో పరిరక్షణ కమిటీ
- మహా శివరాత్రి సందర్భంగా ఎంతో ఘన చరిత్ర కలిగిన కోటగుళ్ల పై ప్రత్యేక కథనం

### ఆలయానికి ధర్మకర్తగా స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్న అట్లూరి వెంకట లక్ష్మీ నరసింహారావు పావన రాజ్యలక్ష్మి దంపతులు

గణపురం వాస్తవ్యులు వ్యాపార రీత్యా హైదరాబాద్ లో స్థిరపడిన ప్రముఖ వ్యాపారవేత్త ప్రణయ్ ఇండస్ట్రీస్ అధినేత అట్లూరి వెంకట లక్ష్మీ నరసింహారావు పావన రాజ్యలక్ష్మి దంపతులు కళ్యాణ ఉత్సవాన్ని 2012లో ప్రారంభించి ప్రతి సంవత్సరం కళ్యాణ ఉత్సవ ఖర్చులను తానే భరిస్తూ ఆలయానికి కొత్త శోభను తెచ్చారు అదేవిధంగా ఆలయం పైకప్పు కురుస్తుండడంతో లక్షల రూపాయలు వెచ్చించి ఆలయం పై భాగంలో రేకుల షెడ్డును నూతన టెక్నాలజీతో నిర్మించారు.



### ఆలయ అభివృద్ధిలో డాక్టర్ దంపతుల పాత్ర కీలకం



కోటగుళ్ల దేవాలయం అభివృద్ధిలో పరకాల వాస్తవ్యులు లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలిత దేవి దంపతులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు పరిరక్షణ కమిటీకి అండగా నిలిచి ప్రతి సంవత్సరం శివరాత్రి ఉత్సవాలకు వాల్ పోస్టర్లు కరపత్రాలతో పాటు ఆలయ ప్రాంగణంలో శివరాత్రి జాగరణ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు విద్యుత్ దీపాల అలంకరణ అన్నదానం త్రాగునీరు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తూ పరిరక్షణ కమిటీకి చేదోడు వాదోడుగా ఉంటున్నారు. సంవత్సరాల తరబడిఆలయ పోషకులుగా కొనసాగుతున్నారు.

### సీఐ నరేష్ కుమార్, లక్ష్మీ దంపతుల సహకారం




2013,14 సంవత్సరంలో గణపురం ఎస్ఐ గా పనిచేసిన దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ లక్ష్మీ దంపతులు ఆలయంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తూ పరిరక్షణ కమిటీకి అండగా నిలిచారు.



### ఆలయానికి ఆడబిడ్డగా తహసిల్దార్ అంబటి రజిత

2013, 14 సంవత్సరంలో గణపురం మండల తాసిల్దారుగా పనిచేసిన అంబటి రజిత సురేష్ దంపతులు ఆలయానికి ఆడపడుచుగా ప్రతి కార్యక్రమంలో పాలుపంచుకుంటూ ప్రతి కార్తీక పౌర్ణమి శివరాత్రి పర్వదినాలకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీకి వెన్ను దన్నుగా నిలుస్తున్నారు. మొదటి సారి కోటగుళ్లలో కాకతీయ ఉత్సవాలు తాసిల్దార్ అంబటి రజిత చేతుల మీదుగా నిర్వహించారు.

### ఆలయ ప్రాంగణంలో గోశాల నిర్మాణం



కోటగుళ్ళ ఆలయ ప్రాంగణంలో గోశాలను డాక్టర్ రాజేశ్వరప్రసాద్ లలితా దేవి డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి, డాక్టర్ కోడూరు ప్రవీణ్ కుమార్ దీప రేఖ దంపతులు వారి తండ్రి కోడూరు మల్లేశం జ్ఞాపకార్థం సుమారు 6 లక్షలతో గోశాల నిర్మాణం చేపట్టారు. అదేవిధంగా ఆలయ అర్చకులకు వేతనాన్ని డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితాదేవి దంపతులు అందజేస్తుండగా గోశాలలో పనిచేస్తున్న వ్యక్తికి డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు వేతనాన్ని అందిస్తున్నారు.

### 18 ఏళ్లుగా పరిరక్షణ కమిటీ సేవలు

కోటగుళ్లలో దీపం వెలిగించిన నాటి నుండి వందల సంఖ్యలో కమిటీలో పనిచేసిన సభ్యులు నేడు వివిధ స్థాయిలో ఇతర ప్రాంతాల్లో పని చేసుకుంటు వివిధ హోదాల్లో స్థిరపడ్డారు. ఇప్పటివరకు 18 ఏళ్ల ప్రస్థానంలో ఆలయం ఇంత అభివృద్ధిలోకి రావడానికి ముఖ్య కారణం కమిటీలో పనిచేసిన సభ్యులదే శివరాత్రి మహోత్సవాలకు కార్తీక పౌర్ణమి కి కమిటీ సభ్యులదే కీలక పాత్ర.



## పట్టభద్రుల ఎన్నికలలో నిరుద్యోగుల సమస్యల పై ప్రశ్నించే వారిని గెలిపిద్దాం: పీక కిరణ్




కాటారం, ఫిబ్రవరి 24, మేజర్ సూర్య న్యూస్: ఈనెల 27న జరగనున్న పట్టబదులో ఎన్నికలలో నిరుద్యోగ సమస్యలపై ప్రశ్నించే వారిని గెలిపించాలని సామాజిక కార్యకర్త పీక కిరణ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికలలో కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్- మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల జరగబోతున్న సందర్భంగా పట్టభద్రుల సమస్యల పై పోరాడేవారిని, పట్టభద్రల నిరుద్యోగులకు అండగ ఉండేవారిని గెలిపించాలని కోరారు . కాటారం సబ్ డివిజన్ నియోజకవర్గంలోని పట్టభద్రులందరూ ఏకం కావాలని అన్నారు. అగ్రవర్ణాలకు,అణగారిన వర్గాలకు జరుగుతున్న పోరాటంగా ఎన్నికలను గుర్తించాలని అన్నారు. విద్యా వ్యాపార రంగాలలో కోట్ల రూపాయల దండుకున్న దళారులు ఓట్ల కోసం తిరుగుతున్నారని, పట్టభద్రులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అపారమైన విద్యావేత్తను , జ్ఞానిగా పేరన్న వారిని మాత్రమే గెలిపించాలని వారు స్పష్టం చేశారు. విద్యను వ్యాపారం చేసే వారు ఎమ్మెల్సీగా గెలిస్తే చదువుకునే పరిస్థితులు ఇక ఉండవ్ అన్నారు. విద్యావ్యవస్థ ను బలోపేతం చేసేవారిని, నిరుద్యోగులకు వివిధ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ సెంటర్లను, జాబ్ మేళలను ఏర్పాటు చేయాలన్నారు. పట్టభద్రులైన ప్రయివేట్ ఉద్యోగుల ప్రాధమిక అవసరలైన కనీసం వేతనం, ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించే వారిని ఎన్నుకోవల్సిన అవసరం ఉందన్నారు.నీతికి నిజాయతికి కట్టు బడి ఉండే వారికీ ఓటు వేయాలని ప్రతి ఒక్కరు ఓటు ఉన్న వారు ఫిబ్రవరి 27న ఓటు హక్కు వినియిగించుకోవాలి అని పీక కిరణ్. పట్టభద్రుల ఓటర్స్ కు పిలుపునిచ్చారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, ఫిబ్రవరి 24(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి తండ్రి కర్ర ఆశీ రెడ్డి,గ్రామ మాజీ ఎంపీటీసీ చిర్ర ఉపేంద్ర కుమారుడు చిర్ర నితిన్ ఇటీవల మరణించి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పాలకుర్తి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ ప్రధాన కార్యదర్శి పూస మధు,లెథకుల రంగా రెడ్డి,యాదగిరి రెడ్డి,కర్ర రవీందర్ రెడ్డి,పులి సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

### ప్రోఫెల్ మోడల్ పాఠశాలలో ఆరట్స్ క్రాఫట్స్ మడ్ డే



గణపురం రూరల్ , ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య :మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ పాఠశాలలో ఆర్ట్స్, క్రాఫ్ట్ అండ్ మడ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని నర్సరీ ,పిపి1, పిపి2 తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని హార్ట్,క్రాఫ్ట్ అండ్ మడ్ గురించి రకరకాల పూలు ,పండ్లు, ప్రకృతి, జంతువులు చిత్రాలను ఆరట్స్ వేశారు.అలాగే మట్టితో వివిధ రకాల పాత్రలు, దేవుడి బొమ్మలు,రకరకాల వస్తువులు తయారు చేశారు.విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న కళల్ని నైపుణ్యాన్ని వెలికి తీసి వాళ్లలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా వారు నైపుణ్యాన్ని ప్రతిభ పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బ శంకర్ గౌడ్, ల్యాదళ యాదగిరి గౌడ్, సుంకరి జగన్ రెడ్డి, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి మహిళ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్



వరంగల్, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకు తప్పనిసరిగా,బాధ్యతగా డబ్బును పొదుపు చేసి ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఆర్బీఐ వారి వారోత్సవాల్లో భాగంగా ఆర్థిక క్రమశిక్షణ వారోత్సవాలను నిర్వస్తున్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ వారోత్సవాలు ఈ నెల 24 నుంచి 28 వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత, మహిళా శ్రేయస్సు కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆర్థిక క్రమశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ప్రథమ బాధ్యతగా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ హావేలి రాజు, తదితరులు పాల్గొన్నారు

# బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్



స్టేషన్ ఘనపూర్(చిల్పూర్) ,ఫిబ్రవరి24,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా చిల్పూర్ మండల పరిధిలోమార్చ్ 6 నుంచి 14వ తేదీ వరకు చిలుపూర్ గుట్టపై వెలసిన శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో బ్రహ్మోత్సవాల గోడపత్రికలను అలాగే బ్రోచర్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు.కలెక్టర్ ను జాతర బ్రహ్మోత్సవములకు ఆహ్వానించడం జరిగింది. అనంతరం అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) పింకేశ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, జడ్పీ సీఈవో మాధురి షా , జనగామ డీసీపీ రాజా మహేంద్ర నాయక్ , డిపిఓ నాగపూరి స్వరూపరాణి,ఆర్డీవో డిఎస్ వెంకన్నను కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మీ ప్రసన్న , ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి, అర్చకులు బి. రవీందర్ శర్మ, ఎస్. కృష్ణమాచార్యులు, సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ కె. మోహన్, వీరన్న పాల్గొన్నారు.

# ఘనంగా దుద్దిళ్ళ శ్రీను బాబు జన్మదిన వేడుకలు

### 50 కేజీల కేక్ కట్ చేసిన నాయకులు



కాటారం, ఫిబ్రవరి 24, మేజర్ సూర్య న్యూస్: దుదిల్ల శీను బాబు జన్మదిన వేడుకలను కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 50 కేజీల కేకును కట్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీపాదరావు ఆశా సాధన కొరకు శ్రీను బాబు నిరంతర కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకి అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తూ ఆపద్భాంధవుడిగా ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిన మహోన్న వ్యక్తి శీను బాబు అని కొనియాడారు. మంథని ప్రజల శ్రేయసే గేయంగా భావించి వారి జీవితాలు వెలుగు నింపడానికి అనునిత్యం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తెప్పెలా దేవేందర్ రెడ్డి, అంగజాల అశోక్ కుమార్, చీమల సందీప్, కడారి విక్రమ్, కోడి రవికుమార్, కామిడీ వెంకట్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, కొట్టే ప్రభాకర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమీర్, , ఎనగంటి తిరుపతి రెడ్డి, తిరుపతిరెడ్డి, మొగిలి రాజకుమార్, ఆత్మకూరి కుమారి యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

# కనీస మద్దతు ధరకే ఎరువులను విక్రయించాలి

### అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

### స్టాక్ నిల్వ బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య: అధిక ధరలకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కావేరి ఫెర్టిలైజర్స్, సాయిరాం ఫెర్టిలైజర్స్, జేకేఎస్ అగ్రిమాల్ లను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎరువుల విక్రయాలు, రైతుల కొనుగోలు వివరాల రిజిష్టర్లను తనిఖీ చేసి రోజువారీ విక్రయాల వివరాల గురించి ఆరా తీశారు. రైతులకు కొనుగోళ్ల బిల్లులను తప్పనిసరిగా అందించాలన్నారు. అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. అలాగే కనీస మద్దతు ధరకే ఎరువులను విక్రయించాలని స్పష్టం చేశారు. అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వివిధ కంపెనీలకు చెందిన విత్తనాలను పరిశీలించి, నకిలీ విత్తనాలను అమ్మరాదని, రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. స్టాక్ నిల్వ చేసే గోదామును పరిశీలించి, యూరియా బస్తాలు, ఇతర ఎరువుల వివరాల గురించి అడిగి తెలుసు కున్నారు. స్టాక్ నిల్వలకు సంబంధించి వివరాలను బోర్డుపై ఖచ్చితంగా ప్రదర్శించాలన్నారు. సాయిరాం ఫెర్టిలైజర్స్ లో స్టాక్ డిస్ప్లే బోర్డు లేనందున యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆ దుకాణంపై జరిమాన విధించాలని డీఏఓను ఆదేశించారు. అదే విధంగా అక్కడ ఉన్న రైతులతో



మాట్లాడి ఎలాంటి ఎరువులను ఉపయోగిస్తున్నారు, అధిక ధరలకు విక్రయిస్తున్నారా వంటి విషయాలను అడుగగా నాణ్యమైన ఎరువులను ఉపయోగిస్తున్నామని, కనీస మద్దతు ధరకే విక్రయిస్తున్నారని రైతులు కలెక్టర్ కు వివరించారు. తనిఖీలో కలెక్టర్ వెంట డీఏఓ రామారావు నాయక్, ఏడీ బీనా, సంబంధిత శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా వినతుల పరిష్కారం పై దృష్టి సారించండి

### బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

### బల్దియా ప్రధాన కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా వినతుల పరిష్కారం పై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని



బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన



కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తు లను పరిష్కార నిమిత్తం ఆయా



విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ప్రజావాణిలో మొత్తం 65 ఆర్జీలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోన , ఎస్ఈ ప్రవీణ్ చంద్ర ,సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, బయలజిస్ట్ మాధవ రెడ్డి ,హెచ్ ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# చర్మం వలిసి కార్యకర్తలకు పాదరక్షలు చేపించిన మాకు రుణం తీరదు



**బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉండి కాపాడుకోవడం మా బాధ్యత**

**కేసీఆర్ జిరాక్స్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత**

దంతాలపల్లి ఫిబ్రవరి23 (సూర్య న్యూస్) బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను,పార్టీ అధినేత కేసిఆర్ అభిమానులకు ఎప్పుడూ అండగా నిలిచే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కార్యకర్తకు చేయూతను అందించి మరోసారి తన గొప్పమనసు చాటుకున్నారు,మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రామానుజాపురం గ్రామానికి చెందిన చిర్రా సతీష్ అనే యువ కుటుంబం 2001లో బీఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి బీఆర్ఎస్ కార్యకర్తగా నేటికి ఉండడం మరియు,కెసిఆర్ వీరాభిమాని,చిన్ననాటి నుంచి వినికిడి సమస్య ఉన్న




సతీష్ డిగ్రీ పూర్తి చేశారు.అయితే,స్వయం ఉపాధి కోసం జిరాక్స్ మిషన్, లాప్టాప్ ఇప్పిస్తే స్వయం ఉపాధి పొందుతానని ఇటీవల కెసిఆర్ జన్మదినం రోజున ఎమ్మెల్సీ కవితకు సతీష్ మెసేజ్ చేశారూ దానికి స్పందించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత స్పందించి అమెచేయుతను అందించి జిరాక్స్ సెంటర్ ఏర్పాటు కావలసిన వసతులు కల్పించి,సోమవారం సతీష్ గ్రామం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రామనుజపురం గ్రామానికి స్వయంగా ఆమే వచ్చి ప్రారబించారు,ఈ సందర్భంగా ఆమె మర్లడుతూ తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటుకై తనప్రాణాంన్నీ కూడా పణంగా పెట్టడానికి వెనుకాడని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు,2001 నుండి బీఆర్ ఎస్ పార్టీ కి కట్టుబడి ఉండి,ఉద్యమ కాలంలో ఒక్కడైన పార్టీ ని మోసిన సతీష్ తండ్రి మల్లం లింగన్న,కెసిఆర్ వీరాభిమాని సతీష్ కుటుంబం గురించి తెలుసుకొని స్పందించినట్లు ఎమ్మెల్సీ కవిత చెప్పారు ఎక్కడున్నా కార్యకర్తలను కాపాడుకుంటామని అన్నారు,మాచర్మం వలసి




కార్యకర్తలకు పాదరక్షలు చూపించిన మా ఋణం తీరదని,ఆమె ఆవేదనాతొ మాట్లాడారు,ప్రత్యకరాష్ట్ర సాధనకు ఎంతో కృషి చేశారని వారిని కాపడుకోవడం మసబాద్యత అని అన్నారు, తెలంగాణ రాష్ట్రం వచ్చాక నీళ్లు నిధులు నియామకాలు అన్ని తెచ్చుకున్నామని అన్నారు,ఈ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గుర్తుచేశారు,ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు,డోర్నకల్ శాసన సభ్యులు డి ఎస్ రెడ్యానాయక్,మాజీఎంపీ మలోత్ కవిత,బి ఆర్ ఎస్ వి స్టేట్ నాయకులు టైగర్ రగురామ్,వేల్పుకొండ వెంకటేష్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి,మాజీ ఎంపీపీ వొలాద్రి ఉమా మల్లారెడ్డి,మండల బీఆర్ ఎస్మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు, నాయకులు సర్పంచులు సైలజ వెంకటరెడ్డి,బీఆర్ ఎస్ నాయకులు మల్లం లింగన్న,వెంకన్న బాబు గణేష్,తదితరులు పాల్గొన్నారు

# విద్య వైజ్ఞానిక సామాజిక విలువల పై అవగాహన సదస్సు



**అన్నమనేని మేఘాంశ్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

**- కాకతీయ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనిత రెడ్డి**

సంగెం, ఫిబ్రవరి 24 (మేజర్ న్యూస్ సూర్య) మండలలోని కాపుల కనపర్తి గ్రామలో ఉన్న జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు పరీక్షల పై ఏ.ఎం అర్ ఫౌండేషన్ పరిధిలో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సుకు కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనిత రెడ్డి, ఏ హెచ్ టి ఎస్ ఐ ఫిలిప్ రాజు, సి డబ్ల్యూ సి మెంబర్ డాక్టర్ పరికి సుధాకర్, చైల్డ్ కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు శోభారాణి అధ్యక్షత వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా అనిత రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజ ఉండి పరీక్షలు మంచిగా రాసి రిజల్ట్ లో సత్తా సాధించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లల హక్కుల గురించి హక్కులు వాటి విజయ విధానాలను నాలుగు రకాల హక్కులు( జీవించే హక్కు ,భాగస్వామ్యం హక్కు, పాల్గొనే హక్కు ,రక్షణ పొందే హక్కు) గురించి తెలియపరిచారు. డాక్టర్ పరికి సుధాకర్ మాట్లాడుతూ పిల్లల ఆత్మస్థైర్యాన్ని పెంపొందింపజేసి ఆత్మ పరిశీలన చేత ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు సమయానికి రాసే విధంగా మంచి మార్కులతో ఉన్నత స్థాయిలో ఉండాలని సూచించి. పిల్లలను అభినందిస్తూ పాఠశాలలో పిల్లలందరూ ఉన్నతమైన మార్కులతో పాస్






కావాలని ఆకాంక్షించారు.ఎస్ఐ మాట్లాడుతూ యాంటీ వుమెన్ ట్రాఫ్కింగ్ లో మానవ అక్రమ రవాణాకు గురవుతున్న పిల్లలందరి గురించి అక్రమ రవాణా నివారించాలి పిల్లలను రక్షించాలి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు.పాఠశాల స్టాఫ్ సెక్రటరీ శ్రీ రాజన్న మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మ ధైర్యము ప్రగతి సాధించే విధంగా పాఠశాల విద్యార్థులు చదివి వారి యొక్క ప్రగతికి మెట్లుగా ఉండాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది అందరూ మాట్లాడి విద్యార్థులను అభినందించి, పిల్లలకు సంబంధించిన అన్ని విషయాలను తెలియజేయడం జరిగింది. అన్నమనేని మేఘాంశారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం పిల్లలకు మిఠాయిలు, బిస్కెట్స్ పంపిణీ కార్యక్రమం ఏ ఎం ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులను, డాక్టర్ పరికి సుధాకర్ అనిత రెడ్డి ఎర్ర శ్రీకాంత్ ఫిలిప్ రాజు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా పిల్లలకు స్వీట్లు బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగింది.

# బిఆర్ఎస్ కార్యకర్తలను ఆదుకుంటాం

**-పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి-**



దామెర:సూర్య(మేజర్ న్యూస్) మండలంలోని ఒగ్లాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కిన్నెర రమేష్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుందడంతో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శిచారు.ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం తో పాటు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గండు రాము,ఒగ్లాపూర్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, దమ్మన్నపేట మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి, నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

### పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్ లకు శిక్షణ కార్యక్రమం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్–ఖమ్మం–నల్గొండ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, అందుకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వరంగల్- ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, తహసీల్దార్ లకు రెండవ విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని 12 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు అన్ని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ లు సందర్శించి, మూత్రశాలలు, విద్యుత్, ఫర్నిచర్, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటయ్యేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను నిర్వహించాలని తెలిపారు. ఓటింగ్ గోప్యతను ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలని, ఎన్నికల రోజు ముందు (ఈ నెల 25న) ఉదయం 11 గంటలకు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి సకాలంలో చేరుకొని, తమకు కేటాయించిన ఎన్నికల సామగ్రిని సరిచూసుకొని, ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైన ఒకదానిని ఓటరు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. గుర్తింపు కార్డులలోని చివరి 4 అంకెలను సంబంధిత ఫార్మ్ లలో అధికారులు నమోదు చేయాలన్నారు. మొదటగా ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి ఎడమ చేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు. దివ్యాంగ ఓటర్లకు సంబంధించి 18 సంవత్సరాలు నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించాలన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయలన్నారు. వీరి నుంచి సంబంధిత ధృవీకరణను తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి రెండు గంటలకోసారి నమోదైన ఓటింగ్ వివరాలను పై అధికారులకు అందజేయాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సామగ్రిని జాగ్రత్తగా నిర్దేశిత ప్రదేశాలకు చేర్చాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో తమ ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరిస్తూ పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ ఏజెంట్ లను ఫార్మ్ 10 ద్వారా పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని, ఫార్మ్ 16, పేపర్ సీల్ అకౌంట్, పీఓ డైరీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, బ్యాలెట్ బాక్స్ సీలింగ్ అనేది అత్యంత ప్రాధాన్యమైందని, సీలింగ్ విధానాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తామని వెల్లడించారు. పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బ్యాలెట్ చెల్లుబాటు కాదని కలెక్టర్ స్పష్టం చేశారు.అంతకు ముందు ఎన్నికలకు ముందు, పోలింగ్ సమయంలో, పోల్ తర్వాత నిర్వహించవలసిన విధులపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, అన్ని రకాల ఫార్మ్ లతో పాటు నమూన ఓటింగ్ ప్రక్రియను వివరించి, వారిచే సాధన చేయించి, అవగాహన కల్పించారు. అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ లు నివృత్తి చేశారు. శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్ లు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులు చదువు మీద దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలి

### పరకాల ఆర్డీఓ డాక్టర్ కె. నారాయణ

పరకాల, ఫిబ్రవరి 24. మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు చదువు మీద దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలని పరకాల ఆర్డీఓ డాక్టర్ కె. నారాయణ అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరకాల మండల పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉత్తీర్ణత , వ్యక్తిత్వ వికాసం పై కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ కె. నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పైఐ దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుక రావాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓ పెద్ది అంజనేయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం నిర్ణయించుకుని దాన్ని చేరుకునే విధంగా కృషి చేయాలన్నారు. తహసీల్దార్ విజయలక్ష్మి విద్యార్థులు అందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి కి ఎదిగినప్పుడే తల్లి తండ్రలు, ఉపాధ్యాయులు సంతోషిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్. రమాదేవి, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పరకాల బాలుర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మధు తదితరులు పాల్గొన్నారు.









## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం





పరకాల, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య: శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామం లో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000–2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఆరు నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఒకచోట కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదివిన బడి, నాడు గురువులను నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. పాఠశాలలో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు వినుకొండ సీతారామన్న, బెజ్జంకి పూర్ణ చారి, పి ప్రదీప్ కుమార్, ఆర్. జయపాల్ రెడ్డి, వై. జీవన్ కుమార్, కే. రాజేష్, పి. సతీష్, ఈ. కిషోర్, ఆర్. శ్రీధర్, ఎం. మజినీత్, టీ. విద్యాసాగర్, ఎస్కె. అంజాద్, ఆర్. రాజు, ఎం. ప్రభాకర్, పి. స్వాతి, డి. సంధ్య రాణి, బి. జ్యోతి, ఎం. కవిత, ఏ. ప్రణీత, ఎం. సుమత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వొద్దు

### మండల విద్యాధికారిని సునీత రాణి

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 24(మేజర్ న్యూస్ సూర్య):పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని భీమదేవరపల్లి విద్యాధికారిని మారపల్లి సునీత రాణి సూచించారు. మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్లో సోమవారం పదో తరగతి విద్యార్థులకు ఉత్తీర్ణత, వ్యక్తిత్వ వికాసం పై ప్రత్యేక శిక్షణను ప్రారంభించారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ముల్కనూర్ మోడల్ స్కూల్, పీవీ రంగారావు బాలికల గురుకుల విద్యాలయం, 9 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 10 వ తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థులను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అనవసరంగా భయం, ఒత్తిడికి లోనవ్వొద్దని సూచించారు.100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.10 జిపిఏ సాధించే లక్ష్యంతో ఉత్తీర్ణత, వ్యక్తిత్వ వికాసం పై తరగతుల నిర్వహణను ఎంఈఓ పర్యవేక్షించారు. ఇందులో సబ్జెక్టు నిపుణులు ప్రసాద్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రెహమాన్, కరుణాకర్ రెడ్డి, విజయ్ కుమార్, ఆచరిత, శ్రీకాంత్, స్వరూప, శ్రీనివాస్ రెడ్డి, సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



### ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జడ్పీఎస్ఎస్ హై స్కూల్ లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తొర్రూర్ డి.ఎస్.పి కృష్ణ కిషోర్.



నర్సింహుల పేట ఫిబ్రవరి 24 సూర్యా మేజర్ న్యూస్. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జడ్పీఎస్ఎస్ హైస్కూల్ లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తోరూర్ డి.ఎస్.పి కృష్ణ కిషోర్. ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహించనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొర్రూరు సీఐ గణేష్, స్థానిక ఎస్ఐ సురేష్, తహసిల్దార్ నాగరాజు, ఎంఈఓ రామ్మోహన్, ఆర్ఐ అఖిల్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యుత్ షాక్ తో మహిళ మృతి.



నర్సింహులపేట ఫిబ్రవరి 24 సూర్యా మేజర్ న్యూస్. విద్యుత్ షాకుతో మహిళ మృతి. సోమవారం మండలంలోని వంతడపుల స్టేజి గ్రామానికి చెందిన ముదిశెట్టి శైలజ (30)ఆదివారం రాత్రి విద్యుత్ షాక్తో మృతి చెందింది. రాత్రి కారం, పిండి పట్టే మిల్లుకు శుభ్రం చేస్తు, పట్టా కప్పుతున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురైంది. వెంటనే గమనించిన తల్లి జయమ్మ , పక్కన ఉండే వారి సహాయంతో 108 లో హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయింది అని తెలిపారు. మృతురాలికి ఓ కుమారుడు ఉన్నారు. మృతురాలి తల్లి జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ సురేష్ తెలిపారు.

### పిల్లి దూడయ్య కొడుకుల దాతృత్వం
### మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



కేసముద్రం,ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ గంగపుత్ర సంఘం కు చెందిన డోలి ఆంజ నేయులు,రాములు,లక్ష్మణ్ ల తల్లి డోలి లక్ష్మి ఇటీవల మృతిచెందగా సోమవారం పిల్లి దూడయ్య ట్రస్ట్ పేరున ఆయన కుమారులు మృతురాలి కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మృతుడు పిల్లి దూడయ్య కుమారులు పిల్లి ప్రభాకర్, పిల్లి శ్రీనివాస్, పిల్లి రమేష్, పిల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. తమ తండ్రి దూడయ్య జ్ఞాపకార్థం ట్రస్టును ఏర్పాటు చేసి గ్రామంలో మృతి చెందిన ప్రతి గంగపుత్ర కుటుంబానికి తమ వంతు సహాయం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర పెద్దమనుషులు సందిరి రాజయ్య, ఇండ్ల వెంకన్న, పిల్లి శ్రీనివాస్,రాంబాబు, పిల్లి వెంకన్న, మద్దర్ల బిక్షపతి, బైరు రాజకుమార్, జీవుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు కాజేసిన గ్రామ కార్యదర్శిపై ప్రభుత్వ అధికారులు చర్య తీసుకోవాలి





### సర్పంచు, ఈవో సంతకాలను ఫోర్జరీ చేసిన గ్రామ కార్యదర్శి.
### ఎంపీడీవో కార్యాలయం ముందు లబ్ధిదారులు ధర్నా.

నర్సింహులపేట, ఫిబ్రవరి 24 సూర్య మేజర్ న్యూస్. బిల్లులు కాజేసిన గ్రామ కార్యదర్శి పై ప్రభుత్వ అధికారులు చర్య తీసుకోవాలి, సర్పంచు,ఈవో సంతకాలను ఫోర్జరీ చేసిన గ్రామ కార్యదర్శి, నర్సింహులపేట మండలంలోని గోల్ బోడుక తండా జీపీ పరిధిలో 31 మంది మరుగుదొడ్లు నిర్మాణించుకున్నారు. పూర్తి చేసిన లబ్ధిదారులకు బిల్లులు ఇవ్వకుండా పంచాయతీ కార్యదర్శి తన సొంత ఖాతాలో జమ చేసుకోవడంపై బాధితులు ఆందోళన చేపట్టారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద లబ్ధిదారులతో కలిసి మాజీ సర్పంచ్ బాధవత్ సరోజ కిషన్ నాయక్ ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో 31 మంది లబ్ధిదారులు మరుగు దొడ్ల నిర్మాణం చేసుకున్నారని, ఒక్కో లబ్ధిదారుడికి రూ.12 వేల చొప్పున రూ.3,72000 స్వాహా చేశారని ఆరోపించారు.సర్పంచ్ సంతకంతో పాటు 31 మంది లబ్ధిదారుల సంతకాలను పోర్జరీ చేసి నిధులు కాజేశారన్నారు.ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు సమగ్ర విచారణ జరిపించి బాధ్యుడైన కార్యదర్శి పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో యాకయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదిక అందించి లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్య తీసుకుంటామని ఎంపీడీవో కిన్నెర యాకయ్య హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో బాదావత్ వెంకన్న, ఈవో బద్రి, బాదావత్ బిచ్చు, బాదావత్ కోటేష్, బాదావత్ నాగి, బాదావత్ లక్ష్మణ్, బానోత్ వెంకన్న, బానోత్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉద్యోగులకు,డేటా ఎంట్రీ చేసిన ఆపరేటర్లకు వెంటనే పారితోషికం చెల్లించాలి



### ఎంపీడీవో కు వినతి పత్రం అందజేత

కేసముద్రం,ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ (సూర్య):2024 నవంబర్ నెలలో జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో విధులు నిర్వ హించిన ఎన్యూమ రేటర్లకు,డేటా ఎంట్రీ చేసిన ఆపరేటర్లకు ఇవ్వవలసిన పారితోషికం వెంటనే ఇవ్వాలని కేసముద్రం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి క్రాంతికి సోమవారం పలువురు ఉద్యోగులు,ఆపరేటర్లు వినతి పత్రం అందజేశారు. విధులు నిర్వహించి మూడు నెలలు గడిచినా ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని, సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకుని విధులు నిర్వహించిన ఉద్యోగులం దరికీ,డేటా ఎంట్రీ చేసిన ఆపరేటర్లందరికీ డబ్బులు వెంటనే ఇప్పించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్, వెన్ను బిక్షపతి, పత్తిపాక ఉపేందర్,వి. వెంకటరమణ,చీర మురళి, బండారు స్వాతి, నేలకొండ నాగవాణి, బానోత్ దేవుసింగ్, ఏ.ప్రణీత,ఎస్ అనిత, నేరెళ్ల పద్మ, జి. రేవంత్, జి.రాజు,జి. జస్వంత్, షేక్ అజిత్ లు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్స్ కు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



కేసముద్రం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ (సూర్య):ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రం ప్రిన్సిపాల్ ఎం.అజీజ్ బేగ్ ఆధ్వర్యంలో కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్, ఇంటికన్నె,ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థు లకు సోమవారం పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు.కేసముద్రం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రంలోని విద్యా వనరులను వినియోగించు కొని ఉన్నత స్థానాలకు అధిరోహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రంలో పచ్చదనంతో నిండిన ఆహ్లాదకరమైన వాతావరణంలో సమగ్ర మౌలిక వసతులు కల్పించి విద్యాభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ ఎం.అజీజ్ బేగ్ కృషిని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గుండమల్ల మధు, చంద్ర ప్రకాష్, రమేష్ బాబు, కృష్ణ ప్రసాద్, వీరన్న,సంతోష్ కుమార్, కొమ్మాలు, బాలకృష్ణ, రామ్ చందర్, సాంబరాజు, రాంప్రసాద్, సదాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్థాయి ప్రతిభ పాఠవ పోటీలలో చర్లపల్లి విద్యార్థుల ప్రభంజనం



నడి కూడ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండల కేంద్రంలో సోమవారం మండల స్థాయి పఠన, లిఖిత, గణిత ప్రతిభ పాఠవ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో పాల్గొన్న నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పఠన,లిఖిత, గణిత ప్రతిభ పాటవ పోటీలలో పాల్గొని తమ సత్తా చాటి, మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు చేతులమీదుగా బహుమతి మరియు సర్టిఫికెట్స్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి విద్యార్థులకు మరియు ఉపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయులు బత్తుల రవీందర్, విద్యార్థులు జస్మిత, తనుశ్రీ,అఖిల,రితిక, హరిప్రియ, వశిష్ట భార్గవ, గగన్ వాల్మీకి, హిమాన్స్ రెడ్డి, హర్షిత్, అర్జున్ రెడ్డి, మన్విత్ పాల్గొన్నారు.

## నడికుడ పోలింగ్ బూత్ ను పరిశీలించిన డిసిపి రవీందర్.



నడికుడ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27వ తేదీన నిర్వహించబోయే నడికుడ మండల 29వ పోలింగ్ బూత్ ను సోమవారం ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని ఎన్నికలకు సంబంధించిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నడికుడ తహసిల్దార్ నాగరాజు. సీఐ క్రాంతి కుమార్. మండల వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్ పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోడగుట్ట తండాలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

### అలరించిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు

కేసముద్రం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని పిక్లా తండా శివారు బోడగుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ పాఠశాలలో విద్యతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయం అన్నారు. పాఠశాలలో రకరకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యా యులను ఈ సందర్భంగా ఎంఈఓ అభినందించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం నుంచి విద్యార్థులు ఉపాధ్యా యులుగా పాఠాలు బోధించడం గ్రామస్తులను ఆకట్టుకుంది.అలాగే దేశం మనదే, మేమే ఇండి యన్స్, మీ ప్రేమ కోరే చిన్నారులం ,గురుబ్రహ్మ గురుర్విష్ణు వంటి అనేక నృత్యాలు , పద్యాలు , పాటలు,జీకే మొదలగు కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, పాఠశాల



ప్రధానోపా ధ్యాయులు డివి రమణ , కాంప్లెక్స్ కార్యదర్శి కల్లెం వీరారెడ్డి,ఉపాధ్యాయులు గనె యాదగిరి,గనే పావని , ఏఏపిసి చైర్మన్ అనిత , అంగన్వాడి టీచర్ గుగులోతు నీల,బానోతు పద్మ, గ్రామస్తులు నరేష్ , వెంకన్న,నరేష్ ,వినోద , కల్పన,సరోజ,శిరీష,పద్మ , సాలమ్మ , కొరియో గ్రాఫర్ అవంతిక ఆంగోతు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

పాలకుర్తి పిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య)ఎం.వి ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థలో, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాలపై అవగాహన కార్యక్రమంలో, పాలకుర్తి మండలంలో 2001 సం,, నుండి సుమారు10 సంవత్సరాలు పనిచేసిన పూర్వ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఒకరి నొకరు ఆప్యాయంగా పలకరించుకొని, గతంలో పనిచేసిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథులుగా ఎం.వీ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్, తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారులు ఆర్. వెంకట్ రెడ్డి, జిల్లా కో–ఆర్డినేటర్ ఈ. వెంకటేష్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విప్లవాల పురిటి గడ్డ పాలకుర్తి ప్రాంతంలో, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాలను, రూపుమాపడంలో ఎం.వీ ఫౌండేషన్ కార్యకర్తల కృషి మరువలేనిదాన్నారు.కార్యకర్తలకు సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆనాడు బాల కార్మికులను విముక్తి చేయడం ద్వారా నేడు విద్యార్థులు వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో, పూర్వ మండలాల ఇంచార్జ్ లు పోరెల్ల లక్ష్మయ్య, కే. రణధీర్ రెడ్డి, క్యాంప్ ఇంచార్జ్ లలిత, అకౌంటెంట్ ఆంజనేయులు, క్లస్టర్ ఆర్గనైజర్లు, ఎడవెల్లి సోము, జోడు యాకన్న, గాదరి యాదగిరి, ఎండీ



రబియా, గాదేపాక శ్రీనివాస్, గుగ్గిళ్ళ క్రాంతికుమార్,కోతి రాజు, పున్నం రాజు, విమల, అనపర్తి స్వరూప, రమాదేవి, బొట్టు సుజాత, సరస్వతి, జుబేదా, కడారి సోమన్న, గాదరి మల్లేష్, భూక్య యాకూబ్, మూల ప్రభాకర్ గౌడ్, బల్బుల యాకన్న, శ్రీను, కారు పోతుల శ్రీనివాస్, ఆరూరి యాదగిరి, గ్రామ కార్యకర్తలు, అకౌంటెంట్లు, హాస్టల్ ఫాలో అవర్స్, ముఖ్యంగా సహకరించిన, ఆయా గ్రామాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి గ్రామస్థుల ఆర్థిక సహాయం

పాలకుర్తి పిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలో దండంపెల్లి నర్సయ్య అనారోగ్యం తో చనిపోగా అతనికి నలుగురు ఆడపిల్లలు అత్యంత పేద కుటుంబం ఆతనికి గుంట భూమి లేదు ,ఇల్లు లేదు అలాంటి కుటుంబానికి వల్మిడి గ్రామస్తులు ,ఉపాధ్యాయులు,, ఉద్యోగులు మరియు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు శ్రీ గంట రవీందర్ మరియు గ్రామస్తులు సహకారం తో అందరూ కలిసి 42500 రూపాయలు ఆ కుటుంబానికి ఇవ్వడం జరిగింది.అతని కుటుంబాన్ని ఆదుకోవడం కోసం వారి కుటుంబానికి అందించడం జరిగింది. చిన్నమ్మాయి పెళ్లీడుకు వచ్చింది దయామయులైన దాతలు సహాయం చేయాలని కోరుతున్నామని గ్రామస్థులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బలగుల ఉప్పలయ్య,వీరమల్ల బాబయ్య ,పోతుగంటి నరసయ్య, తండ మల్లయ్య, బీసు యాదగిరి ,జూలూరు రమేష్ ,దోకూరు రాములు, కూటికంటి శ్రీనివాస్, కాసర్ల గిరి, రాపర్తి ఆంజనేయులు,



దండం పెల్లి రామస్వామి, ముత్తయ్య మరియు గ్రామ యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో 26 ఖాళీ పోస్టులు

### ఎలాంటి పైరవీలకు తావులేదు : సిడిపిఓ స్వరూప

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 24(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని 55 అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు, హెల్పర్లు 26 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సిడిపిఓ స్వరూప తెలిపారు. మండలంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సోమవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ మేరకు అంగన్వాడి ఖాళీల వివరాలను వెల్లడించారు. కొత్తపల్లి తండా, గట్లనర్సింగాపూర్, ధర్మారం, భీమదేవరపల్లి, మల్లారం, మాణిక్యాపూర్, ముత్తారం, వంగరలో ఒక్కో సెంటర్, కొప్పూర్, కొత్తపల్లి రెండు సెంటర్లలో రెండు టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ముల్కనూర్ 3, కొత్తపల్లి 3, ధర్మారం, రాంనగర్, గట్లనర్సింగాపూర్, రంగయ్యపల్లి, ముత్తారం, భీమదేవరపల్లిలోని 4 తండాల్లో ఒక్కో హెల్పర్ పోస్ట్ ఖాళీగా ఉన్నాయన్నారు. ఎన్నికల కోడ్ అనంతరం విడుదలయ్యే జీఓ ప్రకారం నియామకం చేపడతామన్నారు. ఈ పోస్టులకు ఆన్ లైన్ లో దరఖాస్తులను స్వీకరిస్తామని



పేర్కొన్నారు. ఎలాంటి పైరవీలకు తావు లేకుండా నియామకం చేపడతామని, పైరవీకారుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఆమె సూచించారు.

## కవితకు ఘన స్వాగతం





మరిపెడ,ఫిబ్రవరి 24,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరిపెడలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.సోమవారం మహబూబాబాద్ జిల్లాలో ఒక్కరోజు పర్యటనలో భాగంగా డోర్నకల్ నియోజకవర్గంలోని దంతాలపల్లి,మరిపెడ,కురవి మీదగా మహబూబాబాద్‌కు వెళ్తున్న క్రమంలో మరిపెడలో ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు గాంధీ సెంటర్లో ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు పేల్చి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.స్వాగతం పలికిన వారిలో మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ద సుదర్శన్ రెడ్డి, మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి,డిఎస్ రవిచంద్ర,మండల నాయకులు మాజీ ఎంపీపీలు గుగులోతు వెంకన్న,అరుణ రాంబాబు,మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ పాల్గొన్నారు. కాగా మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో జాగృతి నాయకురాలు మారిపల్లి మాధవి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కురవికి బయలుదేరి వెళ్లారు

## అప్పుల బాధ తాళలేక ఉరివేసుకొని రైతు ఆత్మహత్య



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్( సూర్య ) పంటలు పండించడానికి తెచ్చిన పెట్టుబడులు ఎక్కువై, పంట దిగుబడి సరిగా రాకపోవడంతో, తెచ్చిన అప్పులు ఎక్కువ అవ్వడంతో తీర్చలేక మనస్థాపానికి గురై ఉరి వేసుకొని రైతు మృతి చెందిన సంఘటన మొగుళ్లపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మొగుళ్ళపెల్లి ఎస్సై బి అశోక్ కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఆరికంతపు రాజు (38) తన కున్న మూడెకరాల వ్యవసాయ భూమిలో మిర్చి, పత్తి,పంట సాగు చేసేవాడు. ఈ క్రమంలో పంట దిగుబడి సరిగ్గా రాకపోవడంతో పెట్టుబడులు పెరిగి అప్పులై, అప్పులు ఎలా తీర్చాలి అని మనోవేదన కు గురై ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో పంటకు నీళ్లు పెట్టి వస్తానని చెప్పిఉరి వేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు.సోమవారం ఉదయం మృతుడు భార్య ఇంకా వస్తలేదని పంట దగ్గరికి వెళ్లి చూసే సరికి తన భూమిలో ఉన్న వేప చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుడు భార్య కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి శవ పంచనామ నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు.

# కవి, కళాకారుడు పోతన సాహిత్యకళా వేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ కు జాతీయ సాహితీ ప్రతిభ పురస్కారం



పాలకుర్తి పిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రక్కన అల్లూరి సీత రామరాజు జిల్లా లోని ఎటపాక రాజ్ పాల్ ఇంజనిరింగ్ కళాశాల లో ఆదివారం రోజున అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో భద్రాద్రి కవితోత్సవం జాతీయ పండుగను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆంధ్రాలోని అల్లూరి సీతారామరాజు జిల్లాల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. శ్రీశ్రీ కళావేదిక 144వ అంతర్జాతీయ శతాధిక కవి సమ్మేళనం లో పాలకుర్తి మండలం బమ్మెర గ్రామవాసి కవి, కళాకారుడు పోతన సాహిత్య కళా వేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ పాల్గొని నవ సమాజ నిర్మాణానికై నే వెలుగు రేఖనై పల్లవిస్తాను అనే కవితను చదవగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు చిట్టె లలిత, జాతీయ కన్వీనర్ కొల్లి రామావతి, ప్రముఖ తెలంగాణ కవి తాళ్లూరి పంచాక్షరయ్య, రాజ్ పాల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వరలక్ష్మి, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి టి పార్థసారథి, భద్రాచలం ఎస్పి ప్రీతం మేడం,మొదలగు పెద్దల చేతుల మీదుగా జాతీయ సాహితీ ప్రతిభా పురస్కారం భుజేందర్ అందుకున్నారు. ప్రశంసా పత్రం, మెమెంటో, పూలదండ, శాలువాతో ఘనంగా భుజేందర్ ను సన్మానించి సత్కరించారు. ఈ జాతీయ కవి సమ్మేళనానికి ఆంధ్ర, తెలంగాణ,ఒరిస్సా, ఛత్తీస్గడ్ రాష్ట్రాలకు చెందిన కవులు సాహితీవేత్తలు పాల్గొన్నారు. జాతీయ సాహితీ ప్రతిభా పురస్కారం అందుకున్నందుకు భుజేందర్ ను పలువురు కవులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసి ప్రశంసించారు.

# విద్యార్థులు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలి





కమలాపూర్ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య :- సినిమాలకు, సెల్ ఫోన్ లకు విద్యార్థులు దూరంగా ఉండాలని మండల విద్యాధికారి శ్రీధర్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంజేపీ బాలుర పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓరియంటేషన్, మోటివేషన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులు రాబోయే ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలలో 100 కు 100 మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకొని విద్యార్థులను ప్రిపేర్ చేయించాలని సూచించారు. పరీక్షలకు సరిగా 24 రోజుల సమయం మాత్రమే ఉందని విద్యార్థులు నిమిషం సమయం కూడా వృధా చేయకూడదని పరీక్ష రాసే సమయంలో ఒక్క నిమిషం చాలా విలువైనదని విద్యార్థులు గ్రహించాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను తలెత్తుకునేలా చేయాలని విద్యార్థులకు సూచించారు. తెలుగు పంచ "స" కారాలు సమయపాలన, సాధన, సరైన ఆహారం, సానుకూల వైఖరి, చక్కని రాత విజయానికి తోడ్పాటును అందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు పెన్ను, నోట్ బుక్ లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం జె పి బాలుర పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవీందర్ ఉపాధ్యాయులు విష్ణుమూర్తి, భూమలింగం,వాసు, శివశంకర్,శ్రీవాస్, రమేష్, నర్సింగరావు సీఆర్పీలు సుభాష్, శ్రీనివాస్, కరుణ తదితరులు పాల్గొన్నారు.

# నైనగుళ్ళ రామలింగేశ్వర కళ్యాణానికి ఆహ్వానం పలికిన ఆలయ కమిటీ



మల్హర్ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని కొయ్యూరు-వల్లెంకుంట గ్రామ పంచాయతీల పరిధిలోని పివి నగర్ అటవీ సమీపంలో గల మానేరు సమీపంలో ఉన్న నైనగుళ్ళ లో ఈ నెల 26న బుధవారం ఉదయం నిర్వహించే శ్రీ మహా రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని తాసిల్దార్, ఎంపీడీఓ, కొయ్యూరు పోలీస్, ఏఎమ్మార్ కంపెనీ అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులకు, నాయకులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 26 బుధవారం ఉదయం 5-00 గంటలకు సుప్రభాత సేవ, అఖండజ్యోతి ప్రజల్వన 8-00 గం!! కు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు10-30 కి ఉత్సవ విగ్రహాలకు పంచామృతాభిషేకాలు, 12-30 లకు శ్రీ గుంటి శ్రవణ్ దంపతులు ఇచ్చిన ఉత్సవ విగ్రహములతో శివపార్వతుల కళ్యాణము అంగరంగవైభవముగా నిర్వహించడం జరుగుతుందని ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు హాజరు కానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృప కటాక్షానికి పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## మహాశివరాత్రి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



శాయంపేట, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల కరపత్రాలను సోమవారం దేవాలయ ఆవరణలో దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ,ప్రధమ రుద్రాభిషేకం,ఆరు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అర్చనలు,అభిషేక పూజలు, రాత్రి 9:30 గంటలకు శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తామని,రాత్రి 12 గంటలకు లింగోద్భావ పూజ, అష్టోత్తర శత బిల్వార్చన, నీరాజనం, మంత్రపుష్పం జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి,మార్త సుమన్, కొలగాని శ్రీనివాస్,కోమటి గణేష్,నీల కోమల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాహక సమావేశం



పాలకుర్తి ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రం లో వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎన్నికల సన్నాహక సమావేశం సోమవారం మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మారం రవి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్యక్రమం లో బిజెపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు పాలకుర్తి నియోజకవర్గ %వీ.ా.జ% ఎన్నికల ప్రభారీ శివరాజ్ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరిగే టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పులి సర్వత్వం రెడ్డి విజయం కోసం పార్టీ కార్యకర్తలు ముందుండి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, వద్దకొండ రవి, బొచ్చు సురేష్, పాలకుర్తి,తొర్రూరు అర్బన్ రూరల్,దేవరుప్పుల, కొడకండ్ల, రాయపర్తి, మండల అధ్యక్షులు, రాజేష్,రాంబాబు, ,పెద్ద గోని రాజు, పులిగిల్ల ఉపేందర్, నూనె అనిల్,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రవణ్, మండల ఎన్నికల కన్వీనర్ భాస్కర్, తిరుపతి నాయక్, సంతోష్,శివ తదితరులు, పాల్గొన్నారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి



తొర్రురు ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య)మండలం రెడ్డి గార్డెన్లో చెర్లపాలెం గ్రామానికి చెందిన కర్ర జనార్దన్ రెడ్డి కుమారుడు మరియు ఎక్కటి వాసు రెడ్డి కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు,యువజన నాయకులు,గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభు శ్రీ మెట్టు రామలింగేశ్వర దివ్య క్షేత్రం మెట్టుగుట్ట





కాజీపేట,ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య, శ్రీ మెట్టు రామప్ప క్షేత్ర చరిత్ర శివకేశవుల మధ్య బేధము లేదని చాటే అద్వైతమతానికి ప్రత్యక్ష నిలయమైన శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయము. హన్మకొండ జిల్లా కాజీపేట రైల్వే స్టేషన్ కు 2. కి.మీ. దూరములో వరంగల్-హైద్రాబాద్ ప్రధాన రహదారి ప్రక్కన మడికొండ గ్రామ సమీపంలో అతిపెద్ద గుట్టపైనున్నది. మెట్టుగుట్టగా ప్రసిద్ధిగాంచిన ఈ పుణ్యక్షేత్రాన్ని కాకతీయ ప్రభువులు నిర్మించారు. దక్షిణ కాశీగా ప్రఖ్యాతిగాంచిన ఈ క్షేత్రంలో మొదట చాళుక్య రాజులు, శ్రీ వీరభద్ర స్వామి ఆలయము నిర్మించినట్లు చరిత్ర తెలుపుచున్నది. కాకతీయుల కాలంలో ఈ క్షేత్రాన్ని మణిగిరిగా పిలిచేవారు. క్రమంగా అది మారుతూ వచ్చి ప్రస్తుతము మెట్టుగుట్టగా పిలువబడుచున్నది. మనోహరమైన పర్వతశ్రేణి పై 55 ఎకరాల స్థలంలో విస్తరించియున్న ఈ గుట్టపై శివకేశవుల ఆలయాలతోపాటు వీరభద్రస్వామి ఆలయం, హనుమంతుని ఆలయం సంతాన వేణుగోపాలస్వామి నవగ్రహా, అన్నపూర్ణ, గణపతి ఆలయాలున్నాయి.

**స్థల పురాణం - క్షేత్ర మహాత్యము**

పూర్వము మునులు, సాధువులు, సిద్ధులు కైలాసమున కొలువుదీరివున్న శివున్ని దర్శించి భక్తితో స్తోత్రము చేసి ప్రసన్నుని చేసుకొనిరి. కరువు కాటకాలతో, వ్యాధులతో బాధపడుతున్న ప్రజలను కాపాడి ఆధ్యాత్మిక, ఆదిభౌతికాది బాధలను తొలగించుటకు భూలోకమున అవతరించుమని ప్రార్థించారు. వారి అభ్యర్ధనకు సంతసించిన పరమశివుడు అభయమిస్తు వారందరిని ఈ సమీప ప్రాంతంలో నివసించుటకు ఆనతిచ్చెను. అచ్చటనే స్వయంభూలింగముగా వెలుస్తానని, అభిషేకాదులతో ఆర్జించమని సెలవిచ్చెను. కొంతకాలమైన పిమ్మట మాండవయ్య శాండిల్యాది తొమ్మండుగురు సిద్ధులు శివుని గూర్చి తపమాచరించగా పరమశివుడు స్వయంభూఃవుగా ఈ గుట్టపై వెలిసెను, వనవాసము చేస్తున్న శ్రీరాముడు ఈ ప్రాంతములో విహరించి శివున్ని అభిషేకించాడట. ఆనాటి నుండి ఈ స్వామి శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామిగా వ్యవహరించబడుచున్నాడు. చాలా కాలము తర్వాత ఈ ప్రాంతంలో అనావృష్టి యేర్పడి ఆకలిబాధలు పెరిగాయి. ఒకరోజు రాత్రి తెల్లవారుజామున ఒక శివభక్తునికి శివుడు స్వప్నములో సాక్షాత్కరించి మెట్టుగుట్టపై తాను వెలసిన విధము తెలిపి అభిషేకించవలసినదిగా ఆజ్ఞాపించెను. నిద్రనుండి మేల్కొన్న ఆ భక్తుడు ఈ కొండ నెక్కి స్వయంభూః లింగమును కనుగొని భక్తి ప్రపత్తులతో అభిషేకించెను. వెంటనే శుభ సూచకముగా చిరుజల్లు ఒకటి కురిసెనట. ఆ తర్వాతి కాలంలో వర్షాలు కురిసి ప్రజలు సుఖంగా వున్నారట. అది మొదలు ఈ భక్తుడు నిత్యము శివార్ధన చేస్తూ చివరకు ముక్తిని పొందెనట. ఆ భక్తుని వంశస్థులే నేటికినీ అర్ధకులుగా వ్యవహరిస్తున్నారు. ఆ భక్తునికి ముక్తినిచ్చినందువల్ల ముక్తి లింగముగా కూడా ఇక్కడి స్వయంభూః లింగం ప్రసిద్ధి నొందినది. అభినవ పోతన బిరుదాంకితులైన వానమామలై వరదాచార్యులవారు మండలము రోజులు మెట్టుగుట్టపై వాగీశ్వరి మంత్రోపాసన చేయగా చదువులతల్లి సరస్వతీ దేవి ప్రత్యక్ష్యమైనది. ఈ సంఘటన 1925 సం||ల క్రితం జరిగినది. ప్రస్తుతము భక్తులు మెట్టుగుట్ట పై శ్రీశ్రీశ్రీ జ్ఞాన సరస్వతీ దేవీ ఆలయ నిర్మాణానికి నడుంబిగించారు. రెండవ ప్రోలరాజు కాలమున ఈ ప్రాంతములో నివసించిన త్రిదండి మహాముని కలలో శ్రీరాముడు కనిపించి పూర్వము తాను మెట్టుగుట్టపై విహరించి స్వయంభూశివలింగాన్ని అభిషేకించిన విషయమును తెలిపి, ఆలయనిర్మాణమునకు ఆదేశించాడట. ఆ ముచి సంగతి చక్రవర్తికి విన్నవించగా అతడు శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణసంది మెట్టుగుట్టపై పుస్త నవగుండాలలో పాలగుండము, తేడి గుండము అడ్డుగుండము, కత్తిగుండము, బ్రహ్మగుండము, రామగుండము, గిన్నె గుండము చాలా ప్రసిద్ధమైనవి. పాల గుండాన్ని సర్వరోగనివారిణిగా, పాపనాశినిగా భక్తులు భావిస్తారు. తాక ఊట కలదని అంటారు. జీడి గుండంలో (పరసిద్ధిగుండం) సంతానార్హులైన స్త్రీలు వరసిద్ధి పొందుతారనే నమ్మకం, పాలగుండం నుండి కాశీ వరకు అనుసంధానమున్నదని భక్తులు చెబుతుంటారు. జీడిగుండం చారిత్రక ప్రాధాన్యము జీడిగుండం ప్రక్కన భీముని పాదముద్రలు కనిపిస్తాయి.

**చారిత్రక ప్రాధాన్యము**

క్రీ.శ. 950లో మణిగిరి గ్రామాన్ని ఒకనాడు వేంగీ దేశ చాకుక్క రాజు సిద్ధకొడుకరు సుకుమాయుడువాథుడు పరిపాలించినట్లు "కొరివి" శాసనాల



ద్వారా తెలుస్తున్నది. చాకుక్కరాజుల అనంతరము మణిగిరి ప్రాంతము కాకతీయ రాజుల వశమైనది. ఈ ప్రాంతం దట్టమైన అడవులతో నిండివుండేది. ఆనాడు ఓరుగల్లును పాలిస్తున్న కాకతీయ ప్రభువులలో నాల్గవ వాడైన రెండవ ప్రోలరాజు సహకారంతో క్రీశ. 1000-1158 మధ్యకాలంలో మెట్టుగుట్టపై శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని నిర్మించినట్లు లభించిన ఆధారాల వల్ల తెలుస్తుంది. క్రీ.శ 1198 నుండి 1251 మధ్య కాలంలో ఉరుగల్లును పాలించిన గణపతిదేవ చక్రవర్తి ఈ కొండపై గల రామాలయంలో విగ్రహాలు నెలకొల్పి, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ముందే శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయం నిర్మించాడు శివాలయం గర్భగుడిలోని స్వయంభూః శివలింగము కాశీలోని స్వయంభూః: శివలింగము మాదిరిగా వుండి భక్తులను విశేషంగా ఆకర్షిస్తుంది. ద్వారపాలకుల విగ్రహాలు వారపాశబద్ధములై చూపరులను ఆకర్షిస్తాయి. గోల్కొండ నవాబు కాలమున సుబేదారుగా వున్న సితాబుకాన్ శివాలయమునకు 4 ఎకరములు, రామాలయమునకు 35 ఎకరములు తరి. 412 ఎకరములు ఖుష్కీ ఇనాముగా ప్రకటించినట్లు 1.192 పసరీ నటరాజ శాసనము ద్వారా తెలియుచున్నది.

దొంతులమ్మ గుండ్లు మెట్టుగుట్టపై 165 అడుగుల ఎత్తులో రెండు శిఖరాలజంట భక్తులను, పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. భీముడి భార్య హిడింది గచ్చకాయలు ఆడుకొని వాటిని ఒకదానిపై ఒకటి పేర్చినట్లు ఘటోత్కజుని జననం ఇక్కడే జరిగినట్లు ఒక కథ ఈ ప్రాంతములో ప్రచారంలో మున్నది. ఈ శిఖరాలలోని ఒక శిఖరంలో అయిదు, మరో శిఖరంలో నాలుగు చొప్పున పెద్ద శిలలు ఒకదానిపై ఒకటి పేర్చినట్లుండి సుమారు 15 కి.మీ. దూరం వరకు కనపడతాయి. ఇంతటి ప్రాశస్త్యము కలిగిన మెట్టుగుట్టపై కార్తీక మాస పూజలు, వరలక్ష్మి పూజలు, శ్రీ గణపతి, దసరా ఉత్సవాలను ప్రతి యేటా వైభవంగా జరుపుతారు. ముఖ్యంగా మహాశివరాత్రినాడు శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి కళ్యాణము, శ్రీరామనవమి నాడు శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణము వైభవంగా జరుపుతారు ఇక్కడే బమ్మెరపోతనను భిక్షకుడి వేషములో సాక్షాత్తు శ్రీరాముడే వచ్చి వచ్చి భాగవత రచనకు ఘంటమునిచ్చినాడని ప్రసిద్ధి. మెట్టుగుట్ట పుణ్యక్షేత్రము ప్రకృతి సుందర దృశ్యములచే సకల పుణ్య తీర్థములకు ఆలవాలమై, శైవ, వైష్ణవ సంప్రదాయ సమన్వయానురూపమై భక్తులకు కొంగు బంగారమై, ఉత్సవ మహావైదవోపేతమై, లోక కళ్యాణ హేతువై దిన దినాభివృద్ధి నొందుతూ భక్తులను, యాత్రికులను, సందర్శకులనూ ఆకర్షిస్తూ తరింపజేస్తున్నది. జీవితంలో ఒక్కసారైనా ఈ క్షేత్ర సందర్శన తరించండి. ఈ దేవాలయములో స్వామి వారికి ప్రతి దినము శైవాగము ప్రకారముగా పూజా కార్యక్రమాలు నిర్వహించబడును. స్వామి వారికి భక్తుల ద్వారా జరిగే ముఖ్య కార్యక్రమములు వివాహం. సంతానం, దాంపత్య జీవితం, ఆరోగ్యం బాగుండాలని శ్రీ స్వామి వారికి పూజలు నిర్వహిస్తారు. అదేవిధంగా ప్రతి సంవత్సరము స్వామి వారి బ్రహ్మోత్సవాలు శైవాగమోక్తంగా పాంచాహ్నిక దీక్షతో అత్యంత వైభవోపేతముగా నిర్వహించబడుచున్నది.

## డంపింగ్ యార్డ్ నుంచి దట్టమైన పొగలు - ఉక్కిరి బిక్కిరి అవుతున్న కూన్య తండా వాసులు



మరిపెడ,ఫిబ్రవరి 24,మేజర్ న్యూస్(సూర్య):డంపింగ్ యార్డ్ నుంచి దట్టమైన పొగలు,ధూళి,దుమ్ము, దుర్వాసన రావడంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న మరిపెడ మున్సిపాలిటీ కున్య తండా వాసులు.సోమవారం సాయంత్రం డంపింగ్ యార్డ్ నుండి వస్తున్న పొగతో తండావాసులు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారు.ఈ విషయానికి సంబంధిత అధికారులకు రాజకీయ నాయకులకు ఎన్నిసార్లు వినిపించుకున్న పట్టించుకోవడం లేదన్నారు. అంతకుముందు ఇలానే డంపింగ్ యార్డ్ నుండి పోగొలతో తండా చుట్టూ ముట్టాయి ఎన్నిసార్లు చెప్పినా కూడా అప్పటికప్పుడు వచ్చి మంటలు ఆర్పేయడం చేస్తున్నారు.ఇక్కడి నుండి డంపింగ్ యార్డ్ తీసేస్తామని చెబుతున్నారు కానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తండావాసులు అన్నారు. ఇప్పటికైనా స్పందించి అధికారులు రాజకీయ నాయకులు డంపింగ్ యార్డ్ మరోచోటికి మార్చాలని ప్రజలు ప్రభుత్వాన్ని విన్నపించుకుంటున్నారు

## ధర్మారంలో పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యాయత్నం....

## 108 లో పరకాల ప్రైవేట్ ఆసుపత్రికి తరలింపు





నడి కూడ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య: నడి కూడ మండలం ధర్మారం గ్రామానికి చెందిన రైతు భాషిక రవి వయస్సు 40 వ్యవసాయ భూమి వద్ద మండల సర్వే అధికారి లక్ష్మీ ప్రసన్న పక్కవారి భూమి సర్వే నిర్వహిస్తూ నా భూమి సర్వే చేస్తుండగా నా భూమిలో సర్వే నిర్వహించకండి. నాకు రెండు రోజులు సమయం కావాలని సర్వే అధికారిని కోరగా అధికారి ససేమి అంటూ తన భూమిలో సర్వే నిర్వహిస్తూ ఉండగా అధికారులు మరియు కుటుంబ సభ్యుల అందరి సమక్షంలో భాషిక రవి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగింది. పురుగుల మందు తాగిన రవిని అధికారులు మరియు కుటుంబ సభ్యులు 108 లో పరకాల ప్రైవేట్ ఆస్పత్రికి తరలించడం జరిగింది. భాషిక రవి భార్య రమ వివరాల ప్రకారం. ధర్మారం గ్రామానికి చెందిన చంద్రయ్య. దయాకర్. వారి వ్యవసాయ భూములు సర్వే కోసం గత సంవత్సరం సర్వే ఫీజు చెల్లించి సర్వే అధికారిని భూమి వద్దకు తీసుకురాగా అధికారిని సర్వే నిర్వహిస్తుండగా సర్వే పూర్తి స్థాయిలో నిర్వహించకుండా మధ్యలోనే అధికారులు వెళ్లిపోవడం జరిగింది. మళ్లీ నెలల తర్వాత సర్వే నిర్వహించడానికి నడికుడ మండల సర్వే అధికారి లక్ష్మీ ప్రసన్న భూమి వద్దకు వచ్చి నా సొంత భూమిలో హద్దులు ఏర్పాటు చేస్తుండగా అడ్డుకొని నాకు కూడా రెండు రోజులు సమయం ఇవ్వండి నేను కూడా సర్వే ఫీజు చెల్లించి సర్వే చేయించుకుంటాను. నా భూమిలో సర్వే చేయకండి అని నా భర్త రవి అధికారిని ఎన్నిసార్లు వేడుకున్నా ఆగకుండా సర్వే నిర్వహిస్తూ హద్దులు ఏర్పాటు చేస్తూ ఉండడంతో అధికారిని సమక్షంలో నా భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగిందని నా భర్త మరణిస్తే నా భర్త మృతికి కారణం సర్వేర్ లక్ష్మీ ప్రసన్న రైతులు చంద్రయ్య. దయాకర్. లే కారణమని బాషిక రవి భార్య రమ తెలియజేశారు.

# స్వయంభు శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దివ్యక్షేత్రం





## మెట్టుగుట్టపై తొమ్మిది రోజులు మహాశివరాత్రి మహోత్సవాలు

కాజీపేట ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట లో కొలువై ఉన్న స్వయంభు శ్రీ మెట్టు రామలింగేశ్వర క్షేత్రంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి శేషు భారతి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు అభిలాష్ మాట్లాడుతూ స్వస్తి శ్రీ చాంద్రమానేనా శ్రీ పురోదినామ సంవత్సర మాఘ బహుళ ఏకాదశి సోమవారం ఫిబ్రవరి 24 వ తేదీ నుండి మార్చ్ నాలుగో తారీఖు వరకు మెట్టుగుట్ట పైన మహాశివరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించబడును ముఖ్యంగా ఫిబ్రవరి 24 నుండి మాఘ మాస బహుళ అమావాస్య శుక్రవారం ఫిబ్రవరి 28 వరకు పాంచాహ్మిక దీక్షతో శైవాగమోక్తంగా బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించబడును. మెట్టుగుట్ట పైన శ్రీ విజయ గణపతి దేవాలయం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం శ్రీ భద్రకాళి అమ్మవారు గణపతి వీరభద్ర స్వామి ఆంజనేయస్వామి దంతులమ్మ గుండ్లు గుండ్లు సుబ్రమణ్య స్వామి పోచమ్మ దేవాలయం నవగ్రహాల మండపం కళ్యాణ మండపాలు శ్రీరామ కోటి స్తూపం మొదలైన దేవాలయాలు ఉన్నాయి మెట్టు రామప్ప క్షేత్రంగా స్వయంభు శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామిగా పిలవబడే ఈ క్షేత్రం శివ కేశవుల మధ్య బేధము లేదని చాటే అద్వైత మతానికి ప్రత్యక్ష నిలయమైన శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి పుణ్యక్షేత్రాన్ని కాకతీయుల ప్రభువులు నిర్మించారు దక్షిణ కాశీగా ప్రఖ్యాతిగాంచిన ఈ క్షేత్రంలో మొదట చాళుక్య రాజులు శ్రీ వీరభద్ర స్వామి ఆలయము నిర్మించినట్లు చరిత్ర తెలుపుతుంది కాకతీయుల కాలంలో ఈ క్షేత్రాన్ని మన గిరిగా వచ్చేవారు క్రమక్రమంగా అది మారి ప్రస్తుతము మెట్టుగుట్టగా పిలవబడుతున్నది మనోహరమైన పర్వత శ్రేణిపై 55 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న ఈ గుట్టపై శివకేశవుల ఆలయాలతో పాటు వీరభద్ర స్వామి ఆలయం, హనుమంతుడు ఆలయం, సంతాన వేణుగోపాల స్వామి, నవగ్రహ, అన్నపూర్ణ, గణపతి ఆలయాలు ఉన్నాయి అని అన్నారు. అనంతరం కార్య నిర్వహణ అధికారి శేషు భారతి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 24 వ తారీకు నుండి బ్రహ్మోత్సవాలు మొదలుకొని మార్ నాలుగో తారీఖు వరకు కొనసాగుతాయని ఫిబ్రవరి 24వ తారీఖు ఉత్సవం ప్రారంభం కాగా గోపూజ గణపతి పూజ మహా పుణ్యాహన పంచగవ్యము అఖండ దీపారాధన మరణము దీక్షాధారణ అస్త్ర రాజార్చన త్రిశూల పూజ ప్రధాన కలశ స్థాపన బలిహరణ నీరాజనం మంత్రపుష్పం మొదలైన కార్యక్రమాలు జరిగాయి ఫిబ్రవరి 25వ తేదీన గవంత పూజలు మంటపరచన వాస్తు పూజ నిత్యపాసన వాస్తు హెూమము వాస్తు బలి నెట్టబలిహరణ నిర్వహించబడును ఫిబ్రవరి 26వ తేదీ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వయంభు శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామికి ఉదయం 3 గంటలకు మేలుకొలుపు సుప్రభాతం ప్రాతక్కాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము నిర్వహించబడును 9 గంటలకు గవంత పూజలు మంటపరచనలు నవ కళాశార్చన రుద్ర మహెూత్సవము నిత్యబలిహరణ సాయంత్రం 7 గంటలకు శ్రీ స్వామివారికి కళ్యాణార్థము ఉత్సవాలు ఊరేగింపుగా కళ్యాణ మండపం వద్దకు చేర్చి సాయంకాల సంధ్యా సమయంలో శ్రీ శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవముగా నిర్వహించబడును లింగోద్భవ కాలంలో స్వామివారి మహా రుద్రాభిషేకము నిర్వహించి మహా నీరాజనం ఇవ్వబడును తెల్లవారుజామున 3 గంటలకు మెట్టుగుట్ట పైన అగ్నిగుండం ఏర్పాటు చేసి భక్తులు అగ్నిగుండంలో నుంచి నడిచి వచ్చి శివపార్వతులను దర్శించుకుంటారు. ఒక్క కాజీపేట మడికొండ గ్రామాల నుండే కాకుండా చుట్టుపక్కల 10 గ్రామాల నుండే కాకుండా ఇతర దూర ప్రాంతాల నుండి సుమారుగా 10 లక్షల మంది భక్తులు రామలింగేశ్వర స్వామి దర్శనానికి వస్తారు అని అన్నారు. డీఎస్పీ శాలిమా మాట్లాడుతూ కొత్తకొండ జాతరలో పగడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మహాశివరాత్రి పర్వదినాన మెట్టుగుట్ట దగ్గర కూడా గట్టి బందబస్తును ఏర్పాటు చేస్తామని, ఏ చిన్న అవాంఛనీయ సంఘటనకు చోటు లేకుండా గస్తీ నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే కావలసిన సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టుగూడ చైర్మన్ పైడిపాల రఘు చందర్, దేవాలయ కార్యనిర్వహణ అధికారి శేషు భారతి, మడికొండ సిఐ కిషన్, డిఎస్పి శాలిమ, శివాలయం ప్రధాన అర్చకులు ఎక్స్ అఫిషియో నెంబర్ రాగిచేడు అభిలాష్ శర్మ, రామాలయం ప్రధాన అర్చకులు విష్ణు పాల్గొన్నారు.

# శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ వార్షికోత్సవము, మహాశివరాత్రి శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం



కాజీపేట ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలో గల శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ధ్వజస్తంభ వార్షికోత్సవము మరియు శివపార్వతుల కళ్యాణ మహెూత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రధాన అర్చకులు జాగళ్లపుడి శ్రీనివాస శర్మ తెలిపారు. దీనికి సంబంధించి ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వస్తిశ్రీ వర్తమాన వ్యవహారిక చాంద్రమానేన శ్రీ క్రోధి నామ సంవత్సరం మాఘ బహుళ ద్వాదశి మంగళవారం రోజున లగాయతు బహుళ చతుర్దశి నుండి గురువారం వరకు మహాశివరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుటకు గ్రామ పెద్దలు, దేవాలయ కమిటీ సన్నాహాలు చేస్తున్నారు. ఫిబ్రవరి 25 మంగళవారం రోజున శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారికి పంచసూక్తములతో రుద్రాభిషేకం, ధ్వజస్తంభము మరియు గోపుర శిఖరమునకు మహా కుభాభిషేకం, హారతి, మంత్రపుష్పం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించబడుతుంది. అదే రేపు సాయంత్రం నాలుగు గంటలకు ఉత్సవమూర్తుల ఊరేగింపు, కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి మహిళ కోలాటాల కార్యక్రమం నిర్వహించబడును రాత్రి 9 గంటలకు పూజ సేవ తీర్థ ప్రసాదం వితరణ ఉంటుంది. ఫిబ్రవరి 26వ తేదీ మహాశివరాత్రి పర్వదినాన ఉదయం 4 గంటలకు స్వామివారికి రుద్రాభిషేకము, భక్తులచే అర్చనలతో ప్రారంభమై, శాశ్వత సభ్యులు, గోపుర ధ్వజస్తంభ దాతల గోత్రనామాలచే ప్రత్యేక అభిషేకము నిర్వహించబడును. సాయంత్రం 6 గంటలకు ఎదుర్కోళ్ళు, గ్రామ దేవత బొడ్రాయి దగ్గర దంపతులందరిని మంగళ వాయిద్యాలతో దేవాలయమునకు తీసుకురావడం, శివపార్వతుల కళ్యాణ మహెూత్సవాన్ని నిర్వహించడం, రాత్రి 10 గంటలకు శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ ఒగ్గు కథ బృందం వారిచే ఒగ్గు కథ కాలక్షేపం కథలు, ముద్రబోయిన రాముల వారి బృందం చే లింగోద్భవ కాలంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించబడును. ఫిబ్రవరి 27వ తేదీన ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, రుద్రాభిషేకం, భక్తి మహెూత్సవం, మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవదేవుడు ఆశీస్సులు పొందగలరని జాగళ్లపుడి శ్రీనివాస శర్మ తెలిపారు.

# త్రికూటేశ్వరాలయంలో బ్రహ్మసూత్ర లింగం




## శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు
## శివపార్వతుల కళ్యాణ మహోత్సవం
## ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి తిరుమల్

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 24(మేజర్ న్యూస్ సూర్య):మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భీమదేవరపల్లి మండలంలోని శివాలయాలను అందంగా అలంకరించారు. రేపు మహాశివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన త్రికూటేశ్వరాలయం, కైలాస కళ్యాణి క్షేత్రం, పాత శివాలయం, సాంబమూర్తి స్వామి దేవాలయాల్లో నిర్వహించబడే మహాశివరాత్రి ఉత్సవాలకు



అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. మండలంలోని ముత్తారంలో కాకతీయుల కాలంలో నిర్మించిన త్రికూటేశ్వరాలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. ఈ ఆలయంలో శివుడు బ్రహ్మసూత్ర లింగ రూపంలో భక్తులకు దర్శనమిస్తాడు. ఈ లింగాన్ని ఒక్కసారి దర్శించుకుంటే 1000 సార్లు దర్శించుకుంటే వచ్చే పుణ్యం వస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. కాకతీయుల కాలంలో నిర్మించిన ఈ ఆలయం, వెయ్యి స్తంభాల గుడి తరహాలోనే ఉండటం విశేషం. ఈ ఆలయంలో మరొక ప్రాముఖ్యత సంతరించుకుంది. ఆలయ ముఖద్వారంలో ప్రవేశించగానే మొదటగా మహా మృత్యుంజయ ఆలయం, సూర్యేశ్వర ఆలయం, వాసు దేవాలయం లో శివుడు లింగ రూపంలో భక్తులకు దర్శనమిస్తాడు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా నేడు ఆలయంలో గణపతి పూజ, అఖండ దీపారాధన ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. రేపు మహాశివరాత్రిని పురస్కరించుకొని ఉదయం రుద్రాభిషేకం, బిల్వార్చన, మహా మృత్యుంజయ హెూమం, సహస్ర దీపాలంకరణ నిర్వహించి రాత్రి 9 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. గురువారం రోజున శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్దేశ్వర మహారాజ్ ప్రవచనాలు, స్వామివారి కరకమలములచే విభూతి, రుద్రాక్ష వితరణ వైభవంగా జరుగుతుంది.

**ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి తిరుమల్**

మహాశివరాత్రి వేడుకల నేపథ్యంలో ఖాజీపేట్ ఏసీపీ తిరుమల్ సోమవారం పలు శివాలయాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. త్రికూటేశ్వరాలయంలో ఆలయ నిర్వాహకులతో మాట్లాడారు. మహాశివరాత్రి రోజు ఆలయంలో జరిగే ప్రత్యేక కార్యక్రమాలను గూర్చి వారిని అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు లను ఆదేశించారు.

# మిత్రునికి భరోసాగా నిలిచిన బాల్యమిత్రులు



మొగుళ్ల పల్లి ఫిబ్రవరి 24 మేజన్ న్యూస్ (సూర్య ) చిన్ననాటి మిత్రుని కుటుంబానికి భరోసాగా నిలిచారు బాల్యమిత్రులు. మండల కేంద్రంలో తమ చిన్ననాటి మిత్రుడు బండారి ప్రశాంత్ తండ్రి బండారి సంపత్ ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబానికి తమ వంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఇందులో పుట్ట అజయ్,ఎస్ శ్రీనివాస్. కే ప్రశాంత్. సి ఎచ్ శ్రీను. ధర్మారపురాజు. డి రాజు. ఎస్ సత్యం. వెంకటేష్. శరత్. చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# అపర్ణ ట్రేడర్స్ షాపును ప్రారంభించిన స్థానిక ఎస్ఐ మాలోత్ సురేష్.



నర్సింహుల పేట ఫిబ్రవరి 24 సూర్యా మేజర్ న్యూస్. సోమవారం మండల కేంద్రంలో స్థానిక ఎస్ఐ మాలోత్ సురేష్ నూతనంగా ఏర్పాటు చేసిన అపర్ణ ట్రేడర్స్ షాప్ ను ప్రారంభించడం జరిగింది ఆయన మాట్లాడుతూ షాపు యజమాని అయిన కుదుర్ల నాగరాజుకు శుభాకాంక్షలు తెలుపుతూ యువత ఉద్యోగ రంగంలో రాణించాలని కోరుతూ ఉద్యోగాలు అందుకూరి వారు స్వయం వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. ఉద్యోగాలకన్నా వ్యాపారాలు చాలా ముందుకు తీసుకెళ్తాయని తెలుపుతూ వ్యాపారంలో ముందుకు సాగాలని కోరుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినగల రమేష్ గారుబిఆర్ఎస్ మండల మాజీ యూత్ అధ్యక్షుడు బండి రమేష్ గారు మాజీ సర్పంచ్ రణధీర్ రెడ్డి నాయకులు రామకృష్ణ అలవాల శ్రీనివాస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో నంబర్ ఫ్లాట్ ఫారం నిర్మించాలి

## రైల్వే కన్ స్ట్రక్షన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ కు వినతిపత్రం అందజేత

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, -రాష్ట్ర కార్యదర్శి,జాతీయ బీసీ సంక్షేమ సంఘం శంతన్ రామరాజు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24,మేజర్ న్యూస్ (సూర్య ):కొత్తగా వేస్తున్న మూడో రైల్వే లైన్ కు నాలుగో నంబర్ ఫ్లాట్ ఫారం నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం రైల్వే నిర్మాణపనుల పర్యవేక్షణలో భాగంగా మానుకోటకు వచ్చిన రైల్వే కన్ స్ట్రక్షన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ గంటా శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ రైల్వే మూడో లైన్ కు మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో నాలుగో ఫ్లాట్ ఫారం తప్పనిసరిగా నిర్మించాల్సిందే అని పునరుద్ఘాటించారు. ప్రస్తుతం ఉన్న రెండు ఫ్లాట్ ఫారాలకు అదనంగా నాలుగో ఫ్లాట్ ఫారం నిర్మించకుంటే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. శ్రీనివాస్ టాకీస్ వైపు కేవలం 120మీట్లర్ల బేబీ ఫ్లాట్ ఫారం మాత్రమే నిర్మించి దీనికి ఫుట్ ఓవర్ బ్రిడ్జి ద్వారా మూడో నంబర్ ఫ్లాట్ ఫారం పై రైలు ఎక్కాల్సి ఉంటుందని అన్నారు. వాస్తవానికి 540మీట్లర్ల ఫ్లాట్ ఫారం అవసరం ఉంటుందన్నారు. వరంగల్ తరహాలో పూర్తిస్థాయి ఫ్లాట్ ఫారం ఉంటేనే పిల్లలు, వృద్ధులు, గర్భిణీలకు ఇబ్బందులు తలెత్తవన్నారు. రోజూ వేలాదిమంది ప్రయాణికులు, లక్షలాది రూపాయల ఆదాయంతో అత్యంత రద్దీగా ఉన్న స్టేషన్లో పూర్తిస్థాయి మౌళికవసతుల కల్పన అత్యవసరం అని అన్నారు. అసలీ సమస్యపై పట్టణ ప్రజలకు సరైన అవగాహన లేకపోవడంతో ప్రశ్నించేవారు లేక రైల్వే అధికారులు తమపని తాము చేసుకుంటూ పోతున్నారని విచారం వ్యక్తంచేశారు. ఇప్పుడు మేల్కొకుంటే.. భవిష్యత్తులో మనకష్టాలకు మనమే కరణమవుతామని హెచ్చరించారు.

రెండునిమిషాలు ఆగే ట్రైన్ ఎక్కాలంటే చివరి సెకన్లలో అయినా ఎక్కే అవకాశం కేవలం నాలుగో ఫ్లాట్ ఫారం ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. అలాగె ట్రైన్ వస్తే శ్రీనివాస్ టాకీస్ ఏరియాలో విపరీతమైన రద్దీ ఉంటుందని అదనపు ఫ్లాట్ ఫారం వస్తే ఆఫీసర్స్ క్లబ్ దగ్గర కూడా ఒక గేటు పెడితే ఫలితం ఉంటుందన్నారు. అదనపు ఫుట్ ఓవర్ బ్రిడ్జితో పాటు లిఫ్టులు, ఎస్కలేటర్లు కూడా అవసరమే అన్నారు. ముమ్మందు మరిన్ని రైళు ఆగే అవకాశం ఉన్నందున ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అమృత్ భారత్ స్టేషన్ గా ఉన్న మహబూబాబాద్ రైల్వేస్టేషన్ కు నాలుగో ఫ్లాట్ ఫారం ఉంటేనే పరిపూర్ణంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు సోమారపు వీరస్వామితో పాటు రైల్వే అధికారులు కోడారి రాధాకృష్ణ, రణదీర్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకుల కారు బోల్తా



డోర్నకల్ ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వీరన్న,మాజీ జెడ్పిటిసి గొర్ల సత్తిరెడ్డి,జక్కుల వెంకటేశ్వర్లు,ఎర్ర శ్రీనివాస్ ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఇందులో ప్రయాణిస్తున్న నాలుగురికి తీవ్ర గాయాలైయ్యాయి. 108 సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. మహబూబాబాద్ సమీపంలోని అమనగల్ ప్రాంతంలో జరిగిన ఓ కార్యక్రమాన్ని హాజరై తిరుగు ప్రయాణంలో డోర్నకల్ పట్టణ శివారులోని చాపలతండ సమీపంలో కారు అదుపుతప్పి పొలాంలోకి దుసుకోపోయింది. వీరంతా మండల ప్రముఖులు కావడంతో ఈ ప్రాంతంలో తీవ్ర సంచలనం కలిగించింది.

## విద్యార్థులకు పోటీ పరీక్షలు



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 24(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులందరికీ గణితోత్సవం, పఠణోత్సవం, లిఖితోత్సవం అంశాలపై సోమవారం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల విద్యాధికారిని సునీత రాణి, సర్టిఫికెట్స్, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రవి ప్రకాష్ రావు, సిఆర్పి మాడుగుల హిమాసాగర్, హెచ్ఎం సంతోష్, రిసోర్స్ పర్సన్స్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఊరుగొండలో రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



దామెర:సూర్య(మేజర్ న్యూస్)ఊరుగొండ గ్రామంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం బిజెపి అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మాట్లాడుతూ భక్తులందరికీ ఆయురారోగ్యాలు ఆ రామలింగేశ్వర స్వామి కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి,మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్,శక్తికేంద్ర ఇన్చార్జ్ గండు పరశురాం,బూత్ అధ్యక్షులు రవీందర్, శివ,విగ్నేష్,గడ్డం కార్తీక్, గడ్డం వేణు, కార్యకర్తలు, తదితరులు,భక్తులు పాల్గొన్నారు.

## వేములపల్లిలో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



దంతాలపల్లి మండలం, ఫిబ్రవరి24(సూర్యన్యూస్) వేములపల్లి గ్రామానికి చెందిన మట్టపల్లి వెంకన్న, వయసు 55 సంవత్సరములు, ఇతను గత రెండు సంవత్సరాల కిందట తన గ్రామంలో ఇల్లు నిర్మించుకున్నాడు ఆ సమయంలో తనకు తెలిసిన వాళ్ళ దగ్గర సుమారు 8 లక్షలు అప్పు తీసుకున్నాడు. అలాగే తన కొడుకు చదువుల విషయంలో కూడా కొంత అప్పు చేసినాడు. అట్టి అప్పు ఎలా తీర్చాలి అనే బాధతో, ఆర్థిక ఇబ్బందులతో ఈరోజు ఉదయం 10 గంటల సమయంలో తన ఇంటి వద్ద వ్యవసాయ అవసరాలకు తీసుకొచ్చుకున్న పురుగుల మందు త్రాగగా, వెంటనే చికిత్స కోసం సూర్యాపేట గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు చనిపోయినాడు మృతుని భార్య మట్టపల్లి ఉప్పలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు తెలియజేశారు మృతుడి కి భార్య ఒక కుమారుడు ఉన్నట్లుగా తెలిపారు

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు









**-వీరభద్రుని ఆలయం లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేక పూజలు**

**-అలరించిన చెంచు, నృత్య కళాకారుల కోలాటాలు**

**మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళా ప్రతినిధులు**

కురవి ఫిబ్రవరి 24,మేజర్ న్యూస్ (సూర్య ):కురవి మండల కేంద్రం లో జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సోమవారం బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. మహిళా ప్రతినిధులు మాజీ ఎం పి పి గుగులోత్ పద్మావతి రవినాయక్ మాజీ జడ్పీటీసీ కొణతం కవిత, కాంపల్లి సొసైటీ చైర్ పర్సన్ కొండపల్లి శ్రీదేవి, అమ్రీ బాయి, లక్ష్మీ రాజు నాయక్ మంగళ హారతితో స్వాగతం పలికారు. జగదాంబ సెంటర్ లోని అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. చెంచు గిరిజన కోలాటం నృత్య కళాబృందం అధ్యంతం అలరించాయి. కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీగా వీరభద్ర స్వామి ఆలయ దర్శనానికి కదిలారు. ప్రజలకు అభివాదం చేస్తూ ఎమ్మెల్సీ కవిత కార్యకర్తలలో జోష్ నింపారు. భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామిని కవిత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు డీఎస్ రెడ్యానాయక్, బానోత్ శంకర్ నాయక్ లతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనం తెలిపారు. భద్రకాళి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు.అనంతరం జాగృతి రాష్ట్ర నాయకులు సంగెం హర్షిత్ వర్మ ,కురవి మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ సంగెం భరత్ వర్మ లు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను తమ ఇంటికి ఆహ్వానించారు. ఘనస్వాగతం పలికి, కవితకు నూతనవస్త్రాలు కానుకగా అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవి, నూతక్కి నరసింహారావు, బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకురాలు రమాదేవి, బండి దీపక్ వీరన్న, కొణతం విజయ్, దొంగలి నరసయ్య, బోజు నాయక్, గంగాధర్ రెడ్డి, యతిరాజ్, కిన్నెర మల్లయ్య, డోర్నకల్ బీఆర్ఎస్ నాయకులు డీఎస్ బాలు, కత్తెరశాల విద్యాసాగర్, ఐలి నరహరి, బోడ శ్రీను, నెహ్రూ నాయక్, కిశోర్ వర్మ బానోత్ రమేష్ మాలోత్ సూర్య ,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆకస్మిక తనిఖీ





**- జిల్లా వైద్యాదికారి గుండాల మురళీధర్**

దంతాలపల్లి ఫిబ్రవరి24 (సూర్య న్యూస్)'మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు దంతాలపల్లి లో జరిగే రెండు మండలాలలో అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తుల నుండి తెమడ సేకరించి జరిపే పరీక్ష యాక్టివ్ కేస్ ఫైండింగ్( ఎఫ్ ఏ సి) క్యాంపును సందర్శించి రికార్డులను పరిశీలించి మాట్లాడుతూ త్వరలో టి బి వ్యాక్సిన్ కూడా అందుబాటులోకి వస్తుందని తెలియజేయడం జరిగినది టీబీ వ్యాక్సిన్ కొనసాగించడానికి అన్ని విధాలా చర్యలు జిల్లాలో తీసుకోవడం జరిగినదని ఇప్పటికే ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి టీబీ వ్యాక్సిన్ తీసుకునే వారి జాబితాను ఆన్లైన్ చేయడం కూడా జరిగిందని తెలియజేయడం జరిగినది క్షయ వ్యాధిని భారతదేశం నుండి 2030 వరకు విముక్తి చేసే పనిలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీని ఒక యూనిట్ గా నిర్ణయించి క్షయ వ్యాధి ముక్త్ గ్రామపంచాయతీగా ఎంపిక చేయడం కూడా జరుగుతుందని తెలియజేయడం జరిగినది ఆశలను మరియు టీబీ నోడల్ పర్సన్ ను టార్గెట్స్ మరియు జనవరి నుండి చేసిన క్యాంపు వివరాలను తెలుసుకోవడం జరిగినది అదే విధముగా వైద్యాధికారి డాక్టర్ చైతన్య మేడం గారిని పర్యవేక్షించాలని సూచించడం జరిగినది ప్రతి ఆశ తప్పకుండా ప్రతి నెల నలుగురికి పరీక్ష విధిగా చేయించాలని ప్రతి ఆశకు ప్రతి నెల మొదటి మంగళవారం జరిగే ఆశ మీటింగులో చెప్పడం జరిగినదని వైద్యాధికారి డాక్టర్ చైతన్య తెలియపరచినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య,డాక్టర్ కవిత మరియు ఎస్ టి ఎస్ సాయి కృష్ణ టీబీ నోడల్ పర్సన్ చలపతిరావు ఆశాలు వైద్య సిబ్బంది రెండు మండలాలలోని అనుమానిత వ్యాధిగ్రస్తులు పాల్గొనడం జరిగినది